303606

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & MADRAS

ఆంధ్ర సచిత్ర వారపత్రిక
ప్రతి శుక్రవారం
కొత్త సీరియల్స్‌తో, వ్యంగ్య చిత్రాలతో
రాజా సినీ వార్తలతో వెలువడుతున్నది
ప్రతివారం తప్పక చదువుతారా?

ఆంధ్రపత్రిక

ఆంధ్రపత్రిక
చందా రేట్లు
దినపత్రికమీద ప్రతి—15పై. ఆదివారపుపత్రిక—18పై
(ఆదివారం పంచికతోసహా) పోస్టుద్వారా

	రూ.పై.		రూ.పై.
సంవత్సరం	63—00	3 నెలలు	15—75
6 నెలలు	31—50	నెలకు	5—25

మేనేజరు, ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

ఉదయం *** విజయవాడ బుధవారం 11—8—1971 Regd. H. No. 506 THE ANDHRA PATRIKA సంపుట 58 సంచిక 131 6 పుటలు 15 పైసలు

ప్రాజెక్టుల క్రిందలేని మెట్టు భూములపై భూమిశిస్తు రద్దుకు ఆలోచన

శాసనసభలో రెవిన్యూమంత్రి వెల్లడి: నీటి పారుదల సౌకర్యంగల మెట్టు భూములపై నీటి తీర్వ పెంచే సంకల్పం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, ఆగస్టు 10:

నీటిపారుదల ప్రాజెక్టుల క్రింద లేని మెట్టు భూములపై శిస్తు రద్దుచేసే ప్రతిపాదనను రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఆలోచిస్తున్నారని రెవెన్యూ మంత్రి శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి నేడు శాసనసభలో చెప్పారు.

అయితే నీటిపారుదల ప్రాజెక్టుల క్రింద గల మెట్టు భూములపై ప్రస్తుతము విధిస్తున్న నీటి తీర్వను పెంచే విషయం కూడ పరిశీలనలో ఉన్నదని రెవెన్యూ మంత్రి తన వాతావరణ ప్రతిపాదనలతో మాట్లాడుతూ చెప్పారు.

కనీసం 50 ఎకరాలలోపు మెట్టు భూములపై శిస్తు రద్దు చేయాలనే సూచన ఒకటి నేడు శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయములో ప్రతిపక్షం వైపునుంచి వచ్చినప్పుడు రెవిన్యూమంత్రి శ్రీ తిమ్మారెడ్డి ఈ భూములపై మొత్తం శిస్తును రద్దు చేసి వ్యత్యాసంగా ఏదైనా విధించాలనే ప్రతిపాదనను గురించి ముఖ్యమంత్రితో ఆలోచిస్తున్నారని ఆయన చెప్పారు.

శ్రీ వేంకటుల నరసింహం నేపథ్య ప్రభావ ప్రశ్నకు జవాబిస్తూ భూమి శిస్తును రద్దు చేసే ప్రతిపాదనలు ఏవీ ప్రభుత్వ దృష్టిలో లేవని రెవిన్యూమంత్రి చెప్పారు. దీనిపై శ్రీ పూల సుబ్బయ్య మెట్టు భూములపై పరి రూపాయలలోపు శిస్తు రద్దు చేసినప్పటికి రైతులకు ఎటువంటి లాభం లేకుండా ఉన్నదని కనీసం 50 ఎకరాల లోపు శిస్తు రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు.

రు. 10 ల లోపు శిస్తు రద్దు చేసినప్పటికి అది సరిగా అమలు జరగడం లేదని శ్రీ సి. రాజేశ్వరరావు ప్రభృతులు స్పష్టం చేశారు. సరిగ్గా అమలు జరగడం లేదనే విషయాన్ని మంత్రి అంగీకరిస్తూ క్రమంగా అమలు జరగడానికి అవసరమైన చర్యలన్నీ తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. రు. 10 ల లోపు శిస్తు చెల్లించేవారెవరెవరో నిర్ణయించేది కరణాలని ఈ లెక్కలు సరిగా ఉండటం లేదని శ్రీ కె. సి. రాజన్ ప్రభృతులు ఫిర్యాదు చేయగా రెండు మూడు నెలల్లో ఆసామీవారీ లెక్కలు ఇవ్వబోతున్నాము గనుక ఆ ఇబ్బందులు తొలగి పోతాయని ఆశిస్తున్నామని మంత్రి అన్నారు. సమిష్టి పట్టాల విభజన జరుగని కారణంగా ఎవరు ఎంత కట్టాలో తేలడం లేదని శ్రీ వెంకటేశం అనగా అందువల్ల వచ్చే ఇబ్బందేమీ లేదని మంత్రి అన్నారు. వ్యవసాయ రాబడి పన్నుకు బదులుగా భూమి శిస్తు పైనే సర్చార్జీ విధించే ప్రతిపాదన ఏదీ ప్రభుత్వ పరిశీలనలో లేదని శ్రీ ఆర్. మహానంద ప్రశ్నకు జవాబుగా రెవిన్యూమంత్రి చెప్పారు. జమాబందీ ఏ విధంగా జరగాలనే విషయం కూడా ప్రభుత్వ పరిశీలనలో ఉన్నట్లు మంత్రి మరొక ప్రశ్నకు జవాబు చెప్పారు. తాలూకా స్థాయిలో జమాబందీ జరుగుతున్నందున రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందుల దృష్ట్యా ఇకముందు ఏర్పాట్లు జరిపేలా ప్రభుత్వ సంకల్పమని ఆయన చెప్పారు. ఇది చాలా సబ్జెక్టు అని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య మహానంద ప్రభృతులు హర్షం వెలిబుచ్చారు. ఆంధ్రప్రదేశ్ తెలంగాణా ప్రాంతం ఇనాముల రద్దు చట్టం కొట్టివేస్తూ హైకోర్టుగత సంవత్సరం మార్చిలో ఇచ్చిన తీర్పు పై రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు పోవడానికి సిద్ధంగా ఉన్నదని ముఖ్యమంత్రి అన్నారు.

రాష్ట్ర కేంద్ర భూమి తనఖా బ్యాంకు ఇనాము భూములపై బుణాలు ఇవ్వవద్దని ప్రాథమిక భూమి తనఖా బ్యాంకులను ఆదేశించిందని కూడా ఆయన చెప్పారు. హైకోర్టు తీర్పు తర్వాత ఇనాం భూములనుంచి రక్షిత కవులుదార్లను తొలగించి ఆ భూములను అమ్ముకుంటున్నారు. కవులుదార్లకు న్యాయం కలుగాలని శ్రీ రాజేశ్వరరావు కోరగా అలాగే అని స్తామని ముఖ్యమంత్రి చెప్పారు.

— — o:o — —

రష్యాతో ఒప్పందం: శాసనసభ ప్రశంస

ఏకగ్రీవంగా తీర్మానం: సోవియట్‌తో సంబంధాలు బలపడగలవని ముఖ్యమంత్రి ఆకాంక్ష

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 10: శాంతి, స్నేహం, సహకారాలను సంబంధించి నిన్న భారత్, సోవియట్ యూనియన్‌ల మధ్య జరిగిన ఒప్పందాన్ని ప్రశంసిస్తూ ఆంధ్రప్రదేశ్ శాసన సభ నేడు ఏకగ్రీవంగా ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

మితవాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ పీ.వీ.జీ. రాజేశ్వరరావు, మితవాద కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ కె. సుబ్బయ్య, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (ఇండి) ఈ తీర్మానాన్ని ప్రతిపాదించారు. భారత్ ప్రభుత్వం, సోవియట్ ప్రభుత్వం సంతకాలు చేసిన చారిత్రాత్మకమైన ఈ ఒప్పందం పట్ల హృదయపూర్వకంగా హర్షాన్ని ఆనందాన్ని ఈ తీర్మానం వ్యక్తం చేసింది.

సభలో అన్ని పక్షాలకు చెందిన పలువురు సభ్యులు చారిత్రాత్మకమైన ఆగస్టు 9 వ తేదీన భారత్, సోవియట్ ప్రభుత్వాలు కుదుర్చుకున్న ఈ ఒప్పందం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ ఒప్పందం తర్వాత భారత దేశం కమ్యూనిస్టుగా ఊరుకోరాదని, బంగ్లాదేశ్ ప్రభుత్వాన్ని వెంటనే గుర్తించాలని కొందరు సభ్యులు కోరారు.

ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ, తీర్మానాన్ని సభ్యులందరూ హృదయపూర్వకంగా బలపర్చడం తమకు సంతోషం కలిగిస్తున్నదన్నారు. భారత్ రష్యాల మధ్య జరిగిన ఈ ఒప్పందం చారిత్రాత్మకమైనదని, ఉద్రేకపరిచే ప్రభావం కలదని ఆయన అన్నారు. ఇది శాంతి, స్నేహం, సహకారాల ఒప్పందమని ఆయన చెప్పారు.

ఈ ఒప్పందం ఏదో ఒక దేశాన్ని ఉద్దేశించి కుదుర్చుకున్నదికాదు, భారత్‌పై దురాక్రమణ లక్ష్యాలు గలవారికి ఇదొక అవరోధంగా పనిచేస్తుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

12న ఢాకా, కలకత్తాలోని బాంత్ పాక్ దౌత్య సిబ్బంది స్వదేశాలకు తరలింపు

స్విస్ ప్రతినిధుల పర్యవేక్షణలో నిర్వహణకు పాకిస్తాన్ అంగీకారం

న్యూఢిల్లీ, ఆగస్టు 10:

ఢాకాలోని భారతీయ దౌత్య సిబ్బందిని, కలకత్తాలోని పాకిస్తానీ దౌత్య సిబ్బందిని ఆగస్టు 12న ఒకేసారి స్వదేశాలకు తరలించడం జరుగుతుంది.

ఆ రెండు ప్రదేశాలలోను స్విస్ ప్రతినిధుల పర్యవేక్షణ కింద ఈ తరలింపు జరుగుతుంది.

భారతీయ సిబ్బంది ఒక రష్యన్ విమానంలోను, ఒక స్విస్ విమానంలోను భారత్‌కు తిరిగివస్తారు. పాకిస్తానీ సిబ్బంది ఇరాన్ విమానంలో కరాచీ చేరతారు.

ఇక్కడ స్విస్ ప్రతినిధుల మధ్యవర్తిత్వం కింద పాకిస్తాన్ ఈ పద్ధతికి అంగీకరించింది.

ఉభయ దేశాల సిబ్బంది స్వంత వస్తువులతో ఆయా విమానాలు మోయగలిగిన వాటిని ఆయా సిబ్బంది సభ్యులు వెంట తీసుకు వెడతారు.

భారీ సామగ్రిని ఆయా స్థలాల్లో స్థానిక ప్రభుత్వం అదీనంలో వుంచడం జరుగుతుంది. వాటిని ఆ తర్వాత నౌకల్లో పంపిస్తారు.

ఢాకా, కలకత్తాలలోని కార్యాలయాల రికార్డులు కూడా స్థానిక ప్రభుత్వం అదీనంలో వుంచబడతాయి. అది తర్వాత పంపబడతాయి.

— — o:o — —

రెండవ టెస్టు డ్రా

మాంచెస్టర్, ఆగస్టు 10: భారత్—ఇంగ్లండు జట్టుల మధ్య ఇక్కడ జరుగుతున్న రెండవ క్రికెట్ టెస్టు పోటీ నేడు వర్షం కారణంగా డ్రా అయింది. ఆట జరుగలేదు. నేడు ఆఖరు రోజు.

స్కోరు వివరాలు:

ఇంగ్లండు: 386 పరుగులు, మూడు వికెట్లకు 245 పరుగులు (డిక్లేర్) భారత్: 212, మూడు వికెట్లకు 65 పరుగులు.

నేడు ఆఖరు రోజు ఆట ప్రారంభం కానందానికి వర్షంవల్ల అంతరాయం కలిగింది.

లార్డ్స్‌లో జరిగిన మొదటి క్రికెట్ టెస్టు కూడా వర్షంవల్ల డ్రా అయింది. ఇక్కడ నేడు ఆట ప్రారంభం కానందానికి 12 గంటల ముందునుండి ఎడతెరిపిలేకుండా వర్షం కురుస్తోంది.

బాంబే టెస్ట్ డ్రా

ఆకాశవాణి వార్తా ప్రసారాలు

ప్రధాని గాంధి సమర్థన

న్యూఢిల్లీ, ఆగస్టు 10: రేడియో సమాచార శాఖకు అనుబంధంగా కలిపివున్న వ్యవస్థీకరణ సంప్రదింపుల సంఘ మొదటి సమావేశం ఈ ఉదయం జరిగింది. ఆకాశవాణిలో వార్తల ప్రసారానికి సంబంధించిన విధానాన్ని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఆ సమావేశంలో గట్టిగా సమర్థించారు.

బంగ్లాదేశ్ విషయంలో ప్రభుత్వ విధానాన్ని సమర్థిస్తూ నిన్న రాజధానిలో జరిగిన ప్రదర్శనలోనే, ఆకాశవాణి వార్తా ప్రసారాన్నిఆమె సమర్థిస్తూ, ఆకాశవాణి పక్షపాత దోరణిలో వుందన్న వారి విమర్శలకు సమాధానంగా శ్రీమతి గాంధి ఇలా అన్నారు. సార్టీ ప్రయోజనాలకు ఆకాశవాణిని ఎప్పుడూ కూడా ఉపయోగించుకోలేదు. ప్రపంచంలో ఎక్కడైనా నిన్నటిరోజున జరిగిన ప్రదర్శన లాంటిది జరిగిందా అని తెలుసుకోగోరుతున్నాను. ప్రపంచంలో ఎక్కడ జరిగింది? ఎక్కడా ఇంతటి భారీ ఎత్తు ప్రదర్శనలు జరగలేదు. లక్షలాది ప్రజానీకం, పాల్గొన్న ప్రదర్శనవిశ్వహించబడిన తీరును, ప్రతివారు హర్షించారు. విదేశస్థులు కూడా ప్రపంచంలో ఎక్కడా ఇంతటిప్రదర్శన చూడలేదన్నారు అని శ్రీమతి గాంధి అంటూ, ఇంకా ఇలా అన్నారు. ప్రతిరోజు ఆకాశవాణి పక్షపాత దోరణిలో ఉన్నదనటం సరికాదు. ప్రభుత్వ దృక్పథాన్ని వివరించడానికే ఆకాశవాణి వినియోగపడుతూంది. ఈ విషయంలో అపోహలు ఉండకూడదు. ఆకాశవాణి పక్షపాతంగాలేదని, ప్రతివారి దృక్పథాన్ని వివరించుటకు అనుమతిస్తున్నారని, ఒకసారి కాదు, రెండుసార్లుకాదు, వందసార్లు అయినా చెప్పడానికి సంకోచించము. జాతీయ భద్రతకు, ఐక్యతకు ప్రమాదకరంగా పరిణమించే సమస్య ఉన్నట్లుఅయితే, అప్పుడు సరిగా దానికి మనం సమాధానం చెప్పవలసి ఉంటుంది అని ఆమె అన్నారు.

రైల్వే ఆస్తుల దొంగతనాలు

సిబ్బంది బాధ్యత: మంత్రి వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 10: రైల్వే ఆస్తుల దొంగతనాలకు సంబంధించిన కేసులలో కొంతవరకు రైల్వే పని వారికి కూడా సంబంధం ఉందని తాము అంగీకరించడంలేదని రైల్వే మంత్రి శ్రీ కె. హనుమంతయ్య చెప్పారు.

ఈ విషయంలో తాము గట్టి ఉత్తర్వులు జారీ చేశామన్నారు. ప్రతి జోన్ పైన బాధ్యతలు నిర్ణయించే విధంగా చూడవలసిందిగా డివిజనల్ రైల్వే మేనేజర్‌ను కోరామన్నారు.

విదేశాంగ విధాన చరిత్రలో మైలురాయి

లోక్‌సభ ఎస్. డి. శర్మ ప్రశంస: చైనాతో సంబంధాల మెరుగుదలకు గోపాలన్ సూచన

న్యూఢిల్లీ, ఆగస్టు 10: భారత్—సోవియట్ యూనియన్‌ల మధ్య నిన్న జరిగిన ఒప్పందం సైనిక ఒప్పందం గాని, విజంధ విధానానికి విరుద్ధమైనది గాని కాదని కొత్త కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులలో ఒకరైన శ్రీ ఎస్. డి. శర్మ నేడు లోక్‌సభలో ఉద్ఘాటించారు.

ఈ ఒప్పందంపై సభలో జరిగిన చర్చలో పాల్గొనగా, సైనికఒప్పందం కుదుర్చుకున్నవారిలో ఒక పక్షం సంఘర్షణకు గురి అయినప్పుడు రెండవ పక్షంకూడా ఆ సంఘర్షణకు గురి అవుతుందని ఆయన అన్నారు. కాని ప్రస్తుత సందర్భంలో పరస్పర సంప్రదింపులు, ప్రమాదాన్ని ఎదుర్కొనేందుకు చర్యలకు మాత్రమే నీలు కల్పించడం జరిగిందని, ఈ చర్యలలో ఆయుధాల సరఫరాకూడా వుండవచ్చునని ఆయన తెలిపారు.

సకాలంలో ఈ చర్య గైకొన్నందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తూ, భారత విదేశాంగ విధానంలో ఈ ఒప్పందం ఒక మైలురాయి అని శ్రీ శర్మ పేర్కొన్నారు. విదేశాంతో, ముఖ్యంగా అమెరికాతో భారత్ సంబంధాలు తీవ్రమై దెబ్బతింటాయన్న వాదితో ఆయన నిరేభించారు. అలా జరగకపోగా భారత్‌పట్ల బంగ్లాదేశ్ సమస్యపట్ల నిక్సన్ ప్రభుత్వం వైఖరి తీవ్రతో స్థిమితపడి, భారత్ అమెరికా సంబంధాలు మెరుగవుతాయని ఆయన అన్నారు.

అమెరికా అధ్యక్షుడుగా నిన్నికాకాపూర్వమే పాక్ పక్షపాతిగా ప్రసిద్ధుడైన శ్రీ నిక్సన్ మరింత వాస్తవికతాయుతమైన దృక్పథం అనుసరించ గలరన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తంచేశారు.

వలసతత్వం, దళితప్రజల సంక్షేమంవల్ల భారత్, సోవియట్ యూనియన్‌ల దృక్పథం లోగల సారూప్యాన్ని గురించి శ్రీ శర్మ చెప్పారు. ఆర్థిక, సాంస్కృతిక సంబంధాల పెంపుదలకు ఈ ఒప్పందంలో ప్రాధాన్యమివ్వబడిందని, యిది ప్రధానంగా శాంతికోసం జరిగిన ఒప్పందమని, దేశానికి అత్యుత్తమ ప్రయోజనకారి అని ఆయన అన్నారు.

ఎ. కె. గోపాలన్ హర్షం

అంతకు ముందు మార్క్సిస్టు పక్షం నాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్ మాట్లాడుతూ ఈ ఒప్పందం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ ఒప్పందం తర్వాత మన విదేశాంగ విధానంలో సంజాయిషీ లేకుండా సాయం దవ ఆశిస్తున్నామని చెబుతూ, దక్షిణ

(మిగతా 4 వ పేజీలో)

"పాకిస్తాన్ వెళ్లే ఆలోచన లేదు"

గ్రోమికో ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 10: తాను ఇస్లామాబాద్ వెళ్లే ఆలోచన లేదని సోవియట్ విదేశాంగమంత్రి ఆండ్రీ గ్రోమికో నేడిక్కడ చెప్పారు.

ఇస్లామాబాద్ రావలసిందిగా పాక్ ప్రభుత్వం తనను ఆహ్వానించినట్లు వచ్చిన వార్తలపై గ్రోమికో వ్యాఖ్యానిస్తూ పై విధంగా చెప్పారు.

శ్రీ గ్రోమికో పత్రికల వారితో మాట్లాడుతూ పాకిస్తాన్ నుంచి ఇంతవరకు తనకు ఎలాంటి ఆహ్వానం రాలేదని తెలిపారు.

భారత్, రష్యా శాంతి ఒప్పందం వల్ల యుద్ధ భయం తొలగి పోనందా అన్న ప్రశ్నకు సమాధానమిస్తూ పరిస్థితి ఇప్పటికే క్లిష్టంగా వున్నదని అందువల్ల ఈ పరిస్థితిని మరింత జటిలం చేసేటట్లు తానేమీ చెప్పలేనని గ్రోమికో అన్నారు.

ఈ ఒప్పందం చరిత్రాత్మకమైన చర్య అని భారత్— రష్యాల మధ్య సంబంధాలు మరింతగా బలపడగలవని తాను గట్టిగా చెప్పగలన్నారు.

ఈ ఒప్పందంపట్ల సోవియట్ వర్గాలలో హర్షం ప్రకటితమైనట్లు మాస్కోనుంచి తనకు సమాచారం చేరినదని గ్రోమికో పేర్కొన్నారు.

శ్రీ గ్రోమికో నేడు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిని కలుసుకుని గంట్సర్ పై సంభాషణలు జరిపారు. శ్రీ సర్దార్ సింగ్‌తో గంటసేపు చర్చించారు. నేటి రాత్రి కూడా స్వరణ్ సింగ్, గ్రోమికోలు సమావేశమై చర్చిస్తారు.

బాంబుల్ పాక్‌తో 45 మంది సంగతేలు

[illegible] అగస్టు 10: రేకంలోగల పమ్రర [illegible] సంబంధించి ఆదివారం [illegible] 21 [illegible] తెలియడం లేదని పోలీసు వర్గాలు [illegible]

[illegible] ఆదివారం జరిగిన సమావేశాలలో ఈ సంఘటన యింతవరకు దేశంలో మునిగిపోయిన [illegible] నుండి 1271 కి చేరింది.

రష్యాతో ఒప్పందం: శాసనసభ ప్రశంస

ఏకగ్రీవంగా తీర్మానం: సోవియట్‌తో సంబంధాలు బలపడగలవని ముఖ్యమంత్రి ఆకాంక్ష

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 10: శాంతి, స్నేహం, సహకారాలను సంబంధించి నిన్న భారత్, సోవియట్ యూనియన్‌ల మధ్య జరిగిన ఒప్పందాన్ని ప్రశంసిస్తూ ఆంధ్రప్రదేశ్ శాసన సభ నేడు ఏకగ్రీవంగా ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

మితవాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ పీ.వీ.జీ. రాజేశ్వరరావు, మితవాద కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ కె. సుబ్బయ్య, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (ఇండి) ఈ తీర్మానాన్ని ప్రతిపాదించారు. భారత్ ప్రభుత్వం, సోవియట్ ప్రభుత్వం సంతకాలు చేసిన చారిత్రాత్మకమైన ఈ ఒప్పందం పట్ల హృదయపూర్వకంగా హర్షాన్ని ఆనందాన్ని ఈ తీర్మానం వ్యక్తం చేసింది.

సభలో అన్ని పక్షాలకు చెందిన పలువురు సభ్యులు చారిత్రాత్మకమైన ఆగస్టు 9 వ తేదీన భారత్, సోవియట్ ప్రభుత్వాలు కుదుర్చుకున్న ఈ ఒప్పందం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ ఒప్పందం తర్వాత భారత దేశం కమ్యూనిస్టుగా ఊరుకోరాదని, బంగ్లాదేశ్ ప్రభుత్వాన్ని వెంటనే గుర్తించాలని కొందరు సభ్యులు కోరారు.

ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ, తీర్మానాన్ని సభ్యులందరూ హృదయపూర్వకంగా బలపర్చడం తమకు సంతోషం కలిగిస్తున్నదన్నారు. భారత్ రష్యాల మధ్య జరిగిన ఈ ఒప్పందం చారిత్రాత్మకమైనదని, ఉద్రేకపరిచే ప్రభావం కలదని ఆయన అన్నారు. ఇది శాంతి, స్నేహం, సహకారాల ఒప్పందమని ఆయన చెప్పారు.

ఈ ఒప్పందం ఏదో ఒక దేశాన్ని ఉద్దేశించి కుదుర్చుకున్నదికాదు, భారత్‌పై దురాక్రమణ లక్ష్యాలు గలవారికి ఇదొక అవరోధంగా పనిచేస్తుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

తీహాట్‌లో వరదలలో ఇరుక్కుపోయిన గ్రామాలకు సైన్యం హెలికాప్టర్లతో సహాయం చేస్తున్నది.

బాంబుల్ పాక్‌తో 45 మంది సంగతేలు

[illegible] అగస్టు 10: రేకంలోగల పమ్రర [illegible] సంబంధించి ఆదివారం [illegible] 21 [illegible] తెలియడం లేదని పోలీసు వర్గాలు [illegible]

[illegible] ఆదివారం జరిగిన సమావేశాలలో ఈ సంఘటన యింతవరకు దేశంలో మునిగిపోయిన [illegible] నుండి 1271 కి చేరింది.

రష్యాతో ఒప్పందం: శాసనసభ ప్రశంస

ఏకగ్రీవంగా తీర్మానం: సోవియట్‌తో సంబంధాలు బలపడగలవని ముఖ్యమంత్రి ఆకాంక్ష

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 10: శాంతి, స్నేహం, సహకారాలను సంబంధించి నిన్న భారత్, సోవియట్ యూనియన్‌ల మధ్య జరిగిన ఒప్పందాన్ని ప్రశంసిస్తూ ఆంధ్రప్రదేశ్ శాసన సభ నేడు ఏకగ్రీవంగా ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

మితవాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ పీ.వీ.జీ. రాజేశ్వరరావు, మితవాద కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ కె. సుబ్బయ్య, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (ఇండి) ఈ తీర్మానాన్ని ప్రతిపాదించారు. భారత్ ప్రభుత్వం, సోవియట్ ప్రభుత్వం సంతకాలు చేసిన చారిత్రాత్మకమైన ఈ ఒప్పందం పట్ల హృదయపూర్వకంగా హర్షాన్ని ఆనందాన్ని ఈ తీర్మానం వ్యక్తం చేసింది.

సభలో అన్ని పక్షాలకు చెందిన పలువురు సభ్యులు చారిత్రాత్మకమైన ఆగస్టు 9 వ తేదీన భారత్, సోవియట్ ప్రభుత్వాలు కుదుర్చుకున్న ఈ ఒప్పందం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ ఒప్పందం తర్వాత భారత దేశం కమ్యూనిస్టుగా ఊరుకోరాదని, బంగ్లాదేశ్ ప్రభుత్వాన్ని వెంటనే గుర్తించాలని కొందరు సభ్యులు కోరారు.

ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ, తీర్మానాన్ని సభ్యులందరూ హృదయపూర్వకంగా బలపర్చడం తమకు సంతోషం కలిగిస్తున్నదన్నారు. భారత్ రష్యాల మధ్య జరిగిన ఈ ఒప్పందం చారిత్రాత్మకమైనదని, ఉద్రేకపరిచే ప్రభావం కలదని ఆయన అన్నారు. ఇది శాంతి, స్నేహం, సహకారాల ఒప్పందమని ఆయన చెప్పారు.

ఈ ఒప్పందం ఏదో ఒక దేశాన్ని ఉద్దేశించి కుదుర్చుకున్నదికాదు, భారత్‌పై దురాక్రమణ లక్ష్యాలు గలవారికి ఇదొక అవరోధంగా పనిచేస్తుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు

టైపు రైటింగ్

Govt Regd. అధికృతము. టైపురైటింగ్ కాలేజీ టెలిఫోన్, టెలిగ్రాఫ్ సైఫర్ రేడియోలకు ఉద్యోగములకు శిక్షణ పొందుటకు 3 కోర్సులకు నెలకు 60/—మాత్రమే ప్రాస్పెక్టస్‌కు స్టాంపులు తలతెలుపుతూ 20పై సెల్ స్టాంపులుంపుము.
B.T.&T.T. College, Guntur-4.

అమలాపురం మున్సిపాలిటీ

ప్రకటన

అమలాపురం మున్సిపల్ పరిధిలోని ఇళ్ళపై పన్నూ మరియు ఖాళీస్థలముల పన్నును ఆస్తిపన్ను తే: 1—4—1971 తేదీ మరిది 1965వ సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీస్ చట్టము ప్రకారం విధించుటకు అమలాపురం మున్సిపల్ కమిషనర్ వారి తీర్మానము తే: 16—10—1970వ తేదీ నెం.2658కు తీర్మానములోనిక్షయించబడినది. తే: 30—3—1971 తేదీ నెం:279కు ఎం. ఎ. గారు ప్రభుత్వము వారి ఉత్తర్వులు మరియు తే: 31—7—71 తేదీ నెం: 2431కు మున్సిపల్ కమిషనర్ వారి తీర్మానము ప్రకారం తే: 16—10—1970 తేదీ నెం: 2658కు కమిషనర్ తీర్మానము రద్దు కాబడినదియు, మరియు 1920 సం:రపు ఆంధ్రప్రదేశ్ (ఆంధ్ర ఏరియా) డిస్ట్రిక్టు మునిసిపాలిటీస్ చట్టము ప్రకారము ఈ మున్సిపల్ పరిధిలోని ఇళ్ళపై మరియు ఖాళీ స్థలములపై ఆస్తి పన్ను విధింపు కొనసాగింపబడుటయు యిందు మూలముగా యావత్తు ప్రజలకు తెలియజేయబడినది.

(సం.) ఆర్. రా—పు,
కమీషనరు.
అమలాపురం, తేది: 4—8—71.

హోమియోపతి

హోమియోపతిలో డాక్టర్లుగా రిజిస్ట్రేషన్ పొందుటకై ఇంగ్లీషు లేక హిందీలో వ్రాయండి.
Board of Homeopathic Practitioners Punjab, Fazilka (Punjab)

లాటరీ టిక్కెట్లు

అన్ని రాష్ట్రములకు లాటరీ టిక్కెట్లు తక్కువ ధరలకు మూలముగా కట్టుటకు రు.1—50 వేస్తే M. O. చేయబడును. 30 టిక్కెట్లు కొనుటకు తగిలా ఖర్చు ఉచితం. (By regd.) టిక్కెట్లు 1 రు 1—30 (By V.P.) SRI GURURAJA ENTERPRISES, Cuddapah.

విద్యా నిష్క్రమణ పత్రము

ఆంధ్ర క్రిస్టియన్ కళాశాల, గుంటూరు

I. ఎం. ఏ. హిస్టరీలో చేరుటకుగాను నిర్ణీత దరఖాస్తు ఫారమును కళాశాల కవుంటర్‌లో రు: 3 లు చెల్లించినవి లేక రు 3—50లు మనియార్డరు ద్వారా ప్రిన్సిపాల్ వారికి పంపినవి పొందవచ్చును.

ప్రవేశము కొరకు అవసరమైన సర్టిఫికేట్లన్నిటినీ జతపర్చిన దరఖాస్తులు ప్రిన్సిపాల్‌వారికి 21—8—1971 తేదీలోపు చేరవలెను.

II. మొదటి సంవత్సరం బి. ఏ. మరియు బి. ఎస్‌సి.లకు ఎన్నికైన అభ్యర్థులకు 14—8—1971 శనివారంనాటికి పోస్టు ద్వారా తెలియపర్చబడును. స్టైపెండ్సు ఇంగ్లీషు మీడియంలోనూ, హ్యూమానిటీస్ తెలుగు మీడియంలోనూ బోధించబడును.

(సం) డా: యెం. జి. థామస్, ప్రిన్సిపాల్.

మలేషియా మాజీ ప్రధాని శ్రీ తుంకు అబ్దుల్‌రహ్మాన్ గత బుధవారం న్యూఢిల్లీలో ప్రధాని శ్రీమతి గాంధినికలుసుకున్నారు.

బారత్, రష్యా ఒప్పందంపై సోవియెట్ పత్రికల హర్షం

పాక్, చైనాల బెదరింపుల దృష్ట్యా ఈ చర్య అనివార్యమని పరిశీలకుల భావన

మాస్కో, ఆగస్టు 10: భారత్, రష్యాల మధ్య కుదిరిన ఒప్పందంపట్ల సోవియెట్ పత్రికలు హర్షం ప్రకటించాయి.

ఈ ఒప్పందంపై సంతకాలు జరిగినప్పుడు న్యూదిల్లీలో, గ్రోమికోలు చేసిన ప్రకటనలను సోవియెట్ ప్రభుత్వ పత్రిక ఇజ్వెస్తియా నిన్న సాయంత్రం ప్రచురించింది.

ఒప్పందం పూర్తి పాఠాన్ని సోవియెట్ పత్రికలు నేడు ప్రచురించాయి.

భారత్, రష్యాల మధ్య కుదిరిన ఒప్పందం మాస్కోలోని దౌత్య వర్గాలకు ఆశ్చర్యం కలిగించింది.

భారతఉపఖండంలో కొత్తగా ఉద్భవిస్తున్న పరిణామంతోను, దౌత్య రంగంలో చైనా సాధారణంతోపాటు సర్వులు తీసుకుంటున్నందున భారత్, రష్యాల మధ్య సంబంధాలు సుదృఢత ఇమ్మడితమవడం అనివార్యమైనదని పరిశీలకులు భావిస్తున్నారు.

భారత ఉపఖండంలో నెలకొంటే పరిణామాలు రాగలవో ఎవరూ ఊహించలేకపోతున్నారు.

ఈ ఒప్పందం పాకిస్తాన్ దుస్సాహసానికి తలపడకుండా నివారించవచ్చునని, అయితే ఇరు దేశాలకూ సంక్షోభం ముంచుకొస్తున్నందున ఇక్కడ అది అమెరికాపైనే కాబట్టి ఆధారపడవచ్చునని దౌత్య పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

లోగడ రష్యా ఈతీర్పుల మధ్య కుదిరిన ఒప్పందంలో ఈ ఒప్పందాన్ని కొందరుపోల్చుతున్నారు.

భారత్, రష్యా ఒప్పందం ఐక్యరాజ్య సమితి ప్రణాళికలోని 51 వ అధికరణానికి అనుగుణంగానే వున్నదని మాస్కో భావించుచున్నదట్టది.

భారత్ శాంతి, స్నేహ సహకార ఒప్పందాలను లోగడ అఫ్గనిస్తాన్, ఇరాన్, ఇరాక్, నేపాల్, బర్మా, ఇండోనేషియా, టర్కీ, సిరియా, ఫిలిప్పీన్సులతో కుదుర్చుకున్నది. ఈ ఒప్పందాలు 1950 ప్రాంతాలలో జరిగాయి.

కాని రష్యా తొలి కాలంనుంచి మిత్రదేశాలతోను, పొరుగుదేశాలతోను శాంతి, సహకార ఒప్పందాలు కుదుర్చుకుంటున్నది.

అదేవిధంగా సమీప్య భద్రతకు ఒప్పందం కుదిరాలని సోవియెట్ కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి లియోనిడ్ బ్రెజ్నేవ్ కొంతకాలంగా చెబుతున్నారు. ప్రధాని అలెక్సీ కోసిగిన్ 1969లో ఢిల్లీ పర్యటనప్పుడు శ్రీమతి ఇందిరాగాంధీతో ఈ విషయాన్నే చెప్పారు.

తుదకు మాస్కోలో రహస్యంగా పని చేసిన శ్రీ డి. పి. ధార్ గురువారం మాస్కో వెళ్ళినప్పుడు ఈ ఒప్పందంపై తుది నిర్ణయం జరిగింది.

రాష్ట్రపతి జన్మదినోత్సవం

తివిధ దళాధిపతుల శుభాకాంక్షలు

న్యూఢిల్లీ, ఆగస్టు 10: సైనిక, నౌకా దళాధిపతులు, రాష్ట్రపతి జన్మదినోత్సవ సందర్భంగా శుభాకాంక్ష సందేశాలను పంపించారు.

సైన్యంలోని వివిధ హోదాల వారితరఫున సైనిక దళాధిపతి జనరల్ మానెక్‌షా తన సందేశంలో జన్మదినోత్సవం సంతోషదాయకంగా జరుగాలని, శుభాకాంక్షలను తెలిపారు. నౌకాదళాధిపతి, అడ్మిరల్ సంధా అన్ని హోదాలు గల వారి తరఫున తన సందేశంలో జన్మదినోత్సవ శుభసందర్భంలో శుభాకాంక్షలు వ్యక్తం చేస్తూ పెక్కు సంవత్సరాలు దేశానికి తమ సేవలైన మార్గదర్శకత్వం లభిస్తుందని ఆశిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు రాష్ట్రపతి పట్ల తమ విధేయత తమ ప్రకటించారు.

సైనిక దళాధిపతి మార్షల్ లాల్ తన సందేశంలో జన్మదినోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ దేశానికి సేవ చేయుటకు సదా తమ సంసిద్ధతను తెలియచేసే ప్రతిజ్ఞను పునరుద్ఘాటించి, విదేశ విదేశీయతలతో అన్ని వేళలా దేశం పట్ల భక్తి ప్రవృత్తులు కలిగి ఉంటామన్నారు.

పి. ఎల్. 480 క్రింద దిగుమతులకు ఇకస్వస్తి

శ్రీ చవన్ ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 10: ఈ సంవత్సరం ఆహార ధాన్యాలు తరుబాటు, పి. ఎల్.480 ఒప్పందం క్రింద ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకోవడం జరగదని లోగడ చేసిన విన్నవించాడికి, ప్రభుత్వం కట్టుబడి వున్నదని నిన్న రాజ్యసభలో ఆర్థిక మంత్రి శ్రీ వై. బి. చవాన్ తెలియచేశారు.

మా నిర్ణయం భారంగానే వున్నది. భయపడి మూడాం గుండెపోం కెడు అని సదస్యా కాంగ్రెసు పాలకుడు శ్రీ ఎం. ఎల్. గురుపాదస్వామికి జవాబు చెబుతూ, ఆయన తెలిపారు.

పాల్గవ ప్రణాళిక అంతరాలకి లక్ష్యంగా పెట్టుకొన్న 129 మిలియన్ టన్నుల ఆహారోత్పత్తి లక్ష్యం సాధించగలదని శ్రీ గురుపాదస్వామి అనుమానం వ్యక్తంచేయగా శ్రీ చవాన్ ఆయనతో అంగీకరించలేదు.

తృతీయ ప్రణాళిక కాలంలో ఆహారోత్పత్తి తగ్గనందుకే, పాల్గవ ప్రణాళిక తొలి రెండు సంవత్సరాలలో ఆహారోత్పత్తి బాగా చెప్పదగినట్టు జరిగిందని శ్రీ చవాన్ అన్నారు.

పాల్గవ ప్రణాళికలో ఆహార ధాన్యాల ఉత్పత్తిలక్ష్యం సాధించుటకు అనేక చర్యలు తీసుకొనబడుతున్నవని సభవారికి శ్రీ చవాన్ చెప్పారు. ఈ చర్యల ఫలితంగాను, వాతావరణ పరిస్థితులు తప్పక సరిగా పాగితే తత్ఫలితంగాను తిండిగింజల ఉత్పత్తిలో వాల్గ్గ ప్రణాళికా లక్ష్యం సాధించబడుతుందని ప్రభుత్వం ఆశిస్తున్నట్టు ఆర్థిక మంత్రి చెప్పారు.

శ్రీయుతులు జె. పి. హాథుల్, ఎమ్.పి. భద్రం ప్రశ్నలకు జవాబు చెబుతూ, పాల్గవ ప్రణాళిక ఆహారకు 129 మిలియన్ టన్నుల ఆహారోత్పత్తి లక్ష్యాన్ని సాధించే స్థితిలో భారత్‌కువున్నదాలని విషయంగురించి ప్రపంచ బ్యాంకుకు సంబంధించిన బృందం తెలియచ్చిన సందేశాలను పత్రికలలో వచ్చిన వార్తలలో చూచామని, శ్రీ చవాన్ తెలియజేశారు. ఇది ప్రపంచబ్యాంకు అధికారయుతమైన అభిప్రాయం అని తాము భావించుట లేదని ఆయన అన్నారు.

పైత్రీ సౌధ నిర్మాణంలో సమిష్టి కృషి ఫలితమే ఈ శాంతి ఒప్పందం

సంవత్సరంలోగా ఇళ్ళస్థలాల పట్టాలు

పశ్చిమగోదావరి కలెక్టరు వివరణ

ఏలూరు, ఆగస్టు 10: ప్రతి నెల, ప్రతి పక్షానికి ఒక గ్రామం చొప్పున అవసరమైన వారికి ఇళ్ళస్థలాలు వెంటనే పట్టాలు సంపిణీ చేయాలన్న సభకాన్ని దృష్టిలో పుంచుకొని అధికారులు ఆ గ్రామాలనుండర్యంచి, స్థానాపతి లేనివారికి జాబితాను తయారు చేసి, పట్టాల పంపిణీ కార్యక్రమం ఒక సంవత్సరం లోగా పూర్తి అయిలాచురుకుగా జరుపవలసినదిగా జిల్లా కలెక్టరు శ్రీ ఎమ్.ఆర్. గోవిందరాజులు మరియు వారికింద పనిచేసే వారికి ఆదేశించారు.

సబ్ కలెక్టరు (శ్రీ టి. వి. అనంతసుబ్బారావు ఎస్పీకోడేరు పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ వై. వెంకటరామరాజు స్థానిక ప్రజలనుద్దేశించి తమ ఆశక నిర్వహణలో తగినశ్రద్ధ వహించాలని హెచ్చరించారు. (స్వ. వి.)

జమ్మూలో సంస్థా కాంగ్రెస్ అడ్‌హాక్ కమిటీ ఏర్పాటు

జమ్మూ, ఆగస్టు 10: జమ్మూకు శ్రీ పి. పి. మోడి అధ్యక్షులుగా సంస్థా కాంగ్రెస్ తాత్కాలిక కమిటీని ఏర్పాటు చేసింది.

సంస్థా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సాదిక్ అలీ ఆదేశంపై తమ పార్టీకి ఒక అడ్‌హాక్ కమిటీ ఏర్పాటు చేయబడ్డాక తాను యిట్టి పదవి ఏర్పాటు, సంస్థా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ మహాత్మాయ్ పటేల్, ఉపాధ్యక్షులు సమావేశంలో చెప్పారు.

ఈ అడ్‌హాక్‌కమిటీ జిల్లా స్థాయిలో కూడా, కమిటీలు ఏర్పాటు చేసి, రాష్ట్ర మండలాలూ, ప్రాదేశిక సభ్యులను చేర్చుచే కార్యక్రమాన్ని ప్రారంభిస్తుందని ఆయన అన్నారు. కొంతకాలం క్రింద మహావీర్ శ్రీ టి. ఎమ్. రాజుగారు కన్వీనర్‌గా ఒక చిన్న కాలం ఏర్పాటు చేశారు. కాని అది ఏ పని చేయలేదు.

త్వరలో కొత్తగా వెళ్ళ అధ్యక్షుడు ప్రజల మధ్య కార్యక్రమాలలో అడ్‌హాక్ కమిటీని పూర్తి చేస్తామని శ్రీ పటేల్ చెప్పారు.

బారత్, పాక్‌ల మధ్య మధ్యవర్తిత్వం ప్రశ్న లేదు

లోక్‌సభలో స్వరన్‌సింగ్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 10: బంగ్లాదేశ్ సమస్యపై భారత్ పాకిస్తాన్‌ల మధ్య మధ్యవర్తిత్వం నెరపే ప్రశ్న లేదని నేడు లోక్‌సభలో విదేశాంగమంత్రి శ్రీ స్వరన్‌సింగ్ స్పష్టం చేశారు.

శ్రీ పి. కె. దేవ్, శ్రీ డి. ఎస్. గార్వాలు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ బంగ్లాదేశ్ సమస్య భారత్, పాకిస్తాన్‌ల మధ్య గల వ్యవహారం కాదని అన్నారు.

బంగ్లాదేశ్ సమస్యపై భారత్, పాకిస్తాన్ మధ్య మధ్యవర్తిత్వం నెరపుతానని ఇస్లామిక్ దేశాల సంస్థ ప్రధాన కార్యదర్శి టుంకు అబ్దుల్‌రహమాన్ భారత్ ... తాయకులను కోరిన విషయం నిజమేనా అని ఈ సభ్యులిద్దరు శ్రీ స్వరన్‌సింగ్‌ను అడిగారు.

శ్రీ స్వరన్‌సింగ్ సమాధానమిస్తూ టుంకు అబ్దుల్‌రహమాన్ చేసిన ప్రకటనను పత్రికలలో చూశామని, కాని ఆయన వద్దనుంచి ప్రభుత్వానికి ఎట్టి వర్తమానం రాలేదని చెప్పారు.

బంగ్లాదేశ్ సమస్య పై భారత్ విధానం అందరికీ తెలిసినదేనని, ఆ సమస్య పాక్ పాలకులకు, బంగ్లాదేశ్ ప్రజలకే సమ్మతమైన మరియు ప్రతినిధులకు మధ్య పరిష్కారం సాధించబడాలన్నదే భారత్ విధానమని శ్రీ స్వరన్ సింగ్ చెప్పారు.

గ్రోమికో అభివర్ణన : భారత ఉప ఖండంలో శాంతికి ముప్పు రాదని స్వరన్‌సింగ్ వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 10: మైత్రి సౌధ నిర్మాణంలో భారత్, రష్యాలు చేసిన సమిష్టి కృషి ఫలితంగా శాంతి, స్నేహ, సహకార ఒప్పందం కుదిరినదని సోవియెట్ విదేశాంగ మంత్రి ఆండ్రి గ్రోమికో నేడిక్కడచెప్పారు.

శాంతి సౌధపక్షలో పెద్ద ముందడుగు వేసినటువంటి ఈ ఒప్పందంపట్ల అధిక సంఖ్యాక దేశాలు, నాయకులు హర్షం తెలుపుతారని తాను ఆశిస్తున్నానన్నారు.

శ్రీ గ్రోమికో గౌరవార్థం భారత విదేశాంగ మంత్రి శ్రీ స్వరన్‌సింగ్ నేడు విందు చేశారు.

ఈ విందులో గ్రోమికో మాట్లాడుతూ భారత్—రష్యాలమధ్య కుదిరిన ఈ ఒప్పందం ఎవరికీ హాని చేయడానికి ఉద్దేశించినది కాదని స్పష్టం చేశారు.

ఈ ఒప్పందాన్ని భారతీయులంతా అభినందించిన విషయాన్ని తాను తమ దేశానికి తిరిగి వెళ్లిన తర్వాత నాయకులకు, పార్టీ కేంద్ర కమిటీకి తెలియజేయగలనని, మన సంఘ్య మరింతగా సాన్నిహిత్యం ఏర్పడి, సహకారం పెంపొందడానికి ఈ ఒప్పందం తోడ్పడగలదని ఆయన చెప్పారు. వేయేళ్ల మన రెండు దేశాల మధ్య మైత్రిని నిలిపివేయగలదని ఆశిస్తున్నానని గ్రోమికో అన్నారు.

శ్రీ స్వరన్‌సింగ్ మాట్లాడుతూ ఈ ఒప్పందం ప్రయోజనాత్మకమైన సహకారం నెలకొనడానికి గట్టి పునాదిని ఏర్పరచినదని, మన స్నేహాన్ని మరింత పటిష్టం చేసేదని చెప్పారు.

ఈ ప్రాంతంలో శాంతికి హామీ సమ్మతమని ఈ ఒప్పందం నిరూపించగలదన్నారు.

ఈ విందుకు హాజరైనవారు : శ్రీయుతులు వై. బి. చవాన్, జగ్‌జీవన్‌రామ్, ఫక్రుద్దీన్ అలీ అహ్మద్, మోహనకుమార మంగళం, సి. సుబ్రహ్మణ్యం, ఎల్. ఎన్. మిశ్రా, ఆర్. కె. ఖాదిల్కార్ ప్రభృతులు.

నీటి సరఫరాలో పొదుపు కార్యక్రమం

పశ్చిమగోదావరి కలెక్టరు వివరణ

ఏలూరు, ఆగస్టు 10: వ్యవసాయపరిశోధనా ప్రయోగాలు పూర్తయిన తరువాతనే నాటివిధానాలను స్థానిక రైతుల వ్యవసాయరంగంలో వారి సమ్మతమేమి బట్టి అమలు జరపడం అన్నది ఆలోచించబడుతుందని అని జిల్లా కలెక్టరు శ్రీ ఎస్. ఆర్. గోవిందరాజు ఇచ్చిన నిజత వ్యవసాయ పరిశోధన కార్యక్రమాభివృద్ధిని సమీక్షిస్తూ వెల్లడి చేశారు.

ప్రస్తుతం నీటి సరఫరా దిసియోగంపల్ల ఎక్కువ భూమిస్వవసాయ యోగ్యంగా మార్చవచ్చునన్న ఉద్దేశ్యంతో పొలాలకు నీరుపల చేయబడిన నీటిని పొదుపుగావాడాలనూ అదికోట్టత్తినట్టేటకారెంతు రకరకాల పంటలను వ్యాప్తి చేయడానికి జిల్లాలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొనుటకు సిద్ధంగుండ నుండిందని కూడా వారు అన్నారు. 1971—72 సంవత్సరానికి వ్యవసాయ పరికరాలు రూపొందించబడ్డాయి.

పెరుగులకోసం, భూసార పరీక్షకార్యాలయం దిగుమతుని రుసుమ్రిలో ఉపయోగించి ఈ కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. రాష్ట్ర విద్యా సంస్థలయిన పరిశోధనా సంస్థ డైరెక్టరు శ్రీ టి. వి. రెడ్డి అధికారులు పాల్గొన్నారు. (స్వ. వి.)

ప్రగతి పథంలో అవరోధాల నివారణకు రాజ్యాంగం సవరణ

రాజ్యసభలో బిల్లు పరిశీలన ప్రారంభం

న్యూఢిల్లీ, ఆగస్టు 10: కొన్ని న్యాయస్థానాల తీర్పులవలన ప్రగతి పథంలో ఏర్పడిన అవరోధాలను తొలగించడానికి తోడ్పడే బిల్లును న్యాయశాఖామంత్రి శ్రీ హెచ్. ఆర్. గోఖలే అభివర్ణించిన రాజ్యాంగం (24 వ సవరణ) బిల్లును రాజ్యసభవారు నేడుపరిశీలనకు తీసుకున్నారు. రాజ్యాంగం ప్రజాస్వామ్యం, ప్రజాభిప్రాయం ఈ దేశంలో పుగ్గలిగేటట్లు చేసేటట్లు ఈ బిల్లును శ్రీ గోఖలే అభివర్ణించారు. ప్రగతి జాగులేని ప్రయత్నమే నా ప్రజాస్వామ్యానికి అత్యుత్తమ ఫలితమని అన్నారు. సభలోని సభ్యులందరూ దీనిని సమర్థించాలని కోరారు. పరిశీలనలో ఈ బిల్లు కొన్ని అభ్యంతరాన్ని కలిగించినట్లయితే న్యాయశాఖామంత్రి ఆధ్వర్యంలో ఒక ఉపసంఘం ఏర్పాటు చేయబడుతుందని అధ్యక్షులు తెలిపారు. సభ్యులు ప్రజాస్వామ్యం పరిరక్షణకు ఈ బిల్లు ఒక సాధనమని అన్నారు. ఈ బిల్లు ప్రజాస్వామ్యానికి ఎలా ఉపయోగపడుతుందో వివరించారు. ఈ బిల్లు ఆమోదానికి ఏలు లేదన్నారు. ఈ బిల్లు ప్రజాస్వామ్యానికి ఎలా ఉపయోగపడుతుందో వివరించారు.

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ వర్క్స్ శాఖ (నీటిపారుదల శాఖ)

సూపరింటెండింగ్ ఇంజనీరు వారి కార్యాలయము, నెల్లూరు సర్కిల్, నెల్లూరు.

టెండర్ నోటీసు నెం. 7/71-72. కాంట్రాక్టు వర్ధతి - కోటు

నీలమేసు టెండర్లు 1, 2 మరియు 3 తగరులలో (జి. ఓ. నెం. 1077 పి. డబ్ల్యు. డి. తే 10—7—67 వి ప్రకారం) కాంట్రాక్టర్ల వద్దనుండి మరియు ప్రసిద్ధిగాంచిన కాంట్రాక్టు సంస్థల నుండియు ఈ క్రింద కనుపరచిన పనులకు నెల్లూరు సర్కిల్, సూపరింటెండింగ్ ఇంజనీరు (నీటిపారుదల శాఖ) నెల్లూరువారితో క్రింద కనుపరచిన తేదులలో సాయంకాలం 4 గం. వరకు తీసుకొనబడును. అదేరోజు సాయంకాలం గం. 4—30 వి. లకు తెరువబడును.

పని పేరు		పని విలువ	టెండరు ఫారాలు అమ్మే తేదీలు	టెండరు దరఖాస్తు	టెండరు దరఖాస్తు తీసుకొనే తేదీలు	టెండరు దరఖాస్తు తెరువు తేదీలు	టెండరు పని ప్రారంభించే తేదీలు	టెండరు పని పూర్తి చేయవలసిన తేదీలు
1	2	3	4	5	6	7	8	
కడప జిల్లా		రూ. పై.	రూ.					
1.	రాజంపేట తాలూకా, చింతకుంట గ్రామమునగర మర్రిమాను వంకకు అడ్డముగా ఒక క్రొత్త చెరువును నిర్మించుట.	20—60	0700	ఒక సంవత్సరం	22—8—71	19—8—71	25—8—71	
2	రాజంపేట తాలూకా, తిమ్మాయపాలెం దగ్గర ఒక క్రొత్త చెరువును నిర్మించుట.	20—60	1900	ఆరు నెలలు	22—8—71	19—8—71	25—8—71	
3.	రాజంపేట తాలూకా, అనంతయ్యగారి పాలెంవద్ద క్రొత్తచెరువు తవ్వుట తరించుట.	20—60	3500	9 నెలలు	22—8—71	19—8—71	25—8—71	
4	జమ్మలమడుగు తాలూకా, ఎర్రంపల్లి దగ్గర మాతేరువాగు అడ్డముగా రిజర్వాయరు నిర్మించుట (నారు భాగమును మరమ్మతులు మాత్రమే.)	20—60	3000	9 నెలలు	22—8—71	19—8—71	25—8—71	
5	బద్వేలు తాలూకా, చిన్నపసరం గ్రామము దగ్గర గడేవాగు మరియు ఉప్పు వాగులకు అడ్డముగా ఒక క్రొత్త చెరువును నిర్మించుట.	20—60	5100	ఒక సంవత్సరం	25—8—71	23—8—71	28—8—71	
6.	బద్వేలు తాలూకా, లోపుపల్లి గ్రామము దగ్గర ఒక వాగునకు అడ్డముగా ఒక క్రొత్త చెరువును నిర్మించుట.	20—60	1800	ఆరు నెలలు	25—8—71	23—8—71	28—8—71	
7.	బద్వేలు తాలూకా, అంబవరము గ్రామము దగ్గర ఒక క్రొత్త చెరువును నిర్మించుట	20—60	5900	ఒక సంవత్సరం	25—8—71	23—8—71	28—8—71	
8.	పులివెందుల తాలూకా, వేముల గ్రామం దగ్గర ముగ్గవంకకు అడ్డముగా ఒక క్రొత్త చెరువును నిర్మించుట.	20—60	7000	ఒక సంవత్సరం	28—8—71	26—8—71	31—8—71	
9.	బద్వేలు తాలూకా, బసినేపల్లి దగ్గర తెగిన చెరువును పునరుద్ధరించుట.	20—60	1800	ఆరు నెలలు	28—8—71	26—8—71	31—8—71	
10.	రాజంపేట తాలూకా, మిట్టపాడు వద్ద రాజంపేట కోనకు అడ్డముగా ఒక రిజర్వాయరును నిర్మించుట.	20—60	10000	రెండు సంవత్సరాలు	28—8—71	26—8—71	31—8—71	

1. టెండరు షెడ్యూళ్ళకుగాను దరఖాస్తులు తీసుకొనుటకు పై కనుపరచిన తేదులకు పైబడి యిచ్చినటువంటి దరఖాస్తులు సాధారణముగా ఆమోదింపబడవు. డాక్యుమెంట్ల ఖరీదు దరఖాస్తుతోనే చెల్లించవలెను.
2. టెండరు డాక్యుమెంట్లు సూపరింటెండింగ్ ఇంజనీరు వారి కార్యాలయములో పై సదుపరిచబడిన తేదులందు కార్యాలయము పనివేళలు కాలములో పొందవచ్చును. (కార్యాలయము పనివేళలు కాలము గం. 10—30 నుండి సా. 5 గం.ల వరకు)
3. టిప్ ఇంజనీరు వారిదగ్గర రూ. 50,000/— డిపాజిటు చేసినటువంటి కాంట్రాక్టర్లు మాత్రం ఈ పనికిగాను, కనుపరచిన తరావులలో 2/5 వంతు మాత్రం చెల్లించినవారు.
4. నెల్లూరు సర్కిల్, సూపరింటెండింగ్ ఇంజనీరుగారు పై పనులకు వచ్చిన ఏ టెండరుగాని లేక మొత్తం టెండర్లు గాని తోసివుచుటకు పూర్తి హక్కులు కలిగియుండుదు.
5. తరావత్తు డిపాజిట్ రూ 10,000 — (రూపాయలు పదివేలు) మించినచో సదరు పనులకు పదివేలుపోను మిగిలిన తరావత్తు షెడ్యూలు బ్యాంకు గ్యారంటీ బాండ్లు సమర్పించబడును.

యం. శివరామిరెడ్డి
సూపరింటెండింగ్ ఇంజనీరు, నెల్లూరుసర్కిల్, నెల్లూరు.

టెండర్ నోటీసు

నివేశన స్థలాల యాలం

సైదరాబాదు యిండోమెంట్సు డిపార్టుమెంటు కమిషనర్ గారి అర్జీలు నెం. ఏ.5/74241/69 తే. 5—9—70 తేదీ ప్రకారం నెల్లూరు మూలపేట శ్రీ వేణుగోపాలస్వామి వారి తాలూకు నెల్లూరు టవున్‌లో కొత్త కాలవ దగ్గర యుండు ఎద్దులరేవు ప్రక్కన దగ్గర ఆనుకొని దక్షిణమునయుండు ఈ క్రింది షెడ్యూలులో తెలిపినట్టి మాగాణిభూమిని యి. 7—18 సెంట్లు ప్లాట్లు చేసియున్నచోటకు తే. 16—8—71 న్ని ఉదయం 9—30 గంటలకు కర్నూలు యిండోమెంట్సు డిపార్టుమెంటు డివ్యూటి కమిషనర్‌గారి సమక్షములో వేలము ప్లాట్లు పురుడు ప్రదేశములో యాలం వేయుదురు. సదరు ప్లాట్లు, ట్రంకురోడ్డు, కాలికి, స్టీల్ హౌస్‌కు దగ్గర యున్నవి. సదరు ప్లాట్లు, విస్తీర్ణము 40, 60 అంకణముల నుండి 70 అంకణముల వరకు విస్తీర్ణము కలిగియుండును.

షరతులు

1. వేలంప్లాట్లు పురుడు ప్రదేశములో తే 16—8—71 న్ని ఉదయం 9—30 గంటలకు భూములు బహిరంగ యాలం వేయబడును.
2. భూమి విస్తీర్ణము 40, 60 అంకణములవరకు విస్తీర్ణము కలిగి ఒక్కొక్క ప్లాటుక్రింద యాలం వేయబడును. యాలం వేయు అధికారికి ఎక్కువ పాట సరియైనది కాదని తోచినయెడల, అట్టి పాటను అంగీకరించక పోవుటకు అధికారమున్నది.
3. పాట పెట్టదలచుకొన్నవారు యాలం అధికారివద్ద రూ 2000 లు (రెండు వేల రూపాయలు) డిపాజిట్టు చేయవలెను.
4. ఎక్కువపాటతో గెలుపొందిన మొదటి పాటదారు యాలం విక్రయము మొత్తంలో పాటగెల్చిన వెంటనే అక్కడనే చెల్లించవలయును. కొరవ మొత్తం పూర్తిగా యాలం తేదీ మొదలు ఒక వారములోపల కట్టివేయవలెను. చెల్లించక తప్పిన యెడల డిపాజిటు మొత్తం, చెల్లించిన విక్రయధన భాగం యావత్తు గోల్పోయి ఆ మొత్తం దేవాలయానికి చెందును. ఆ తర్వాత మరుయాలంలో అగ్గిన మొత్తానికి మొదటి పాటదారే బాధ్యులగుదురు. ఈ పైకాన్ని ఆయన ద్వారా రాబట్టుకొనుటకు దేవాలయానికి హక్కు వున్నది.
5. పాటలో గెలిచి విక్రయించుకొనుమారే స్టాంపు—రిజిస్ట్రేషన్ వగైరా ఖర్చులు భరించుకొనవలెను. ఆయన స్టాంపు కొని విక్రయపత్రం వ్రాయించగానే తేదీలతోనూ సంతకాలు చేయుట.

షెడ్యూలు

గ్రామం పేరు తాలూకా జిల్లా	సర్వే నెంబర్లు	విస్తీర్ణము యి. సెం.	భూమి తరగతి
పెద్దగోపాలపురం అంయం, మూలపేట నెల్లూరు టవున్, తాలూకా.	592	3—10	మాగాణి భూమి
	594	4—09	"
	మొత్తం	7—18	

శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థాన కార్యాలయం, మూలపేట, నెల్లూరు. 5—8—71.
అనం వెంకటరెడ్డి, మేనేజింగ్ ట్రస్టీ.

హిందూస్థాన్ పిప్‌యార్డు లిమిటెడ్,
విశాఖపట్నం—5.
(భారత ప్రభుత్వ యాజమాన్యసంస్థ)

మా సంస్థలోగల యీ క్రింద వివరించిన ఉద్యోగములందు నియమింపబడుటకు అర్హుని తరిరాగ్యముగల భారత పౌరులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

1. లాంచి సరంగ్ : ఒక ఖాళీ.
జీతము స్కేలు : 189—8—205—10—215—11—237—13—250—16—282.
అర్హతలు : 1917, ఇంగ్లాండు స్టీమ్ షిప్పు ఆక్టు ప్రకారము, 1923 ఇండియన్ మర్చెంట్ షిప్పింగ్ ఆక్టు, లేక 1894 మర్చెంట్ షిప్పింగ్ ఆక్టు ప్రకారము మంజూరు చేయబడిన సెకండ్ క్లాస్ హోటాలు ఇంజను డ్రైవర్ల సర్టిఫికేటు పొందియుండవలెను.
వయస్సు : 40 యేండ్ల లోపు.

2. లాంచిడ్రైవరు: ఒక ఖాళీ.
జీతము స్కేలు: రు. 189—8—205—10—215—11—237—13—250—16—282.
అర్హతలు : 1917 ఇండియన్ స్టీమ్ షిప్పు చట్టము ప్రకారము, 1923 ఇండియన్ మర్చెంట్ షిప్పింగ్ చట్టము లేక 1894 మర్చెంట్ షిప్పింగ్ చట్టము ప్రకారము మంజూరు చేయబడిన సెకండ్ క్లాస్ హోటాలు ఇంజను డ్రైవర్ల సర్టిఫికేటు పొందియుండవలెను.
వయస్సు : 40 యేండ్ల లోపు.

అర్హతగల వయస్సుకంటు తగినంత అనుభవమున్నవారికి / షెడ్యూల్డు కులము / షెడ్యూల్డు తెగ / మాజీ సర్వీస్‌మెన్‌లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

కంపెనీ నిబంధనల ప్రకారము డియర్‌నెస్ అలవెన్సు, బోనస్‌లు, అలవెన్సు, ప్రావిడె

బంగ్లాదేశ్‌లో విమోచన పక్షాల విజృంభణ

అనేక రంగాల తీవ్ర పోరాటం : 100 మందికి పైగా పాక్ సైనికుల వధ

అగర్తలా, ఆగస్టు 10: బంగ్లాదేశ్‌లో వివిధ రంగాలలో విమోచన దళాలు,పాక్ దళాల పై దాడులు జరిపి విశేష నష్టం కలిగిస్తున్నవి.

కొమిల్లా, నరసింగ్‌పూర్, నవాబ్‌పూర్, సిరాజ్‌పూర్ ప్రాంతాలలో విమోచన దళాల దాడిలో 30 మంది పాక్ సైనికులు మరణించారు. పాల్దా వద్దలో ఒక సైనిక పడవను విముక్తి దళాలు ముంచివేశాయి. ఈ పడవలో గల పైకొక్కు మంది పాక్ సైనికులు, ఒక మేజరు వీటిలో ముగ్గురు మరణించారు.

కనుక్కు రెండవ తేదీ రాత్రి గెరిల్లాలు ఆళావురాపై పాక్ దళాలపై కాల్పులు జరుపగా 24 మంది సైనికులు మరణించారు. పెద్ద యెత్తున మందు గుండు సామగ్రి నష్టపడింది.

గంగపూర్ ప్రాంతంలో భురుంగమారివద్ద గెరిల్లాలు ముక్కోణపుదాడి జరిపి అరి డజను మంది పాక్ సైనికులను కాల్చి వేశారు.

ఇదే ప్రాంతంలో విమోచన దళాలు పది మంది పాక్ సైనికులను మరో పోరాటంలో సంహరించాయి. సతేల్తరి, పాగ్లామాట్ ప్రాంతాలలో కూడా ఉభయ పక్షాల మధ్య సంఘర్షణలు జరిగాయి.

సిల్హెట్ రంగంలో ఒక చోట పాక్‌సైనిక శకటాన్ని పేల్చి వేయగా 20 మంది సైనికులు మరణించారు. తరచు చోట్ల జరిగిన సంఘర్షణలలో 30 మంది కి పైగా పాక్ సైనికులు మరణించారు.

జెస్సోర్, డాకా రంగాలలో కూడా పెక్కు చోట్ల ఉభయ పక్షాల మధ్య పోరాటంజరిగింది.

—:o:—

శ్రీ మహేశ్ ప్రసాద్ సిన్హా వ్యక్తి

కీర్తి భోజనం

న్యూఢిల్లీ, ఆగస్టు 10 : ప్రముఖ కాంగ్రెసువాది శ్రీ మహేశ్‌ప్రసాద్ సిన్హా వేటి తల్లవారుజామున ఇక్కడ గుండెపోటు వల్ల మరణించారు. శ్రీ సిన్హాకు 71 సంవత్సరాలు ఆయన నిన్ననే యిక్కడకు వచ్చారు. తన కుమారుని యింటివద్ద తెల్లవారు ఝామున రెండు గంటలకు లేచి వాంతి చేస్తూ ఉండన్నారు. మరి 35 నిముషాలలో శ్వాశ్వితంగా కన్నుమూశారు.

శ్రీ సిన్హా తన్ని నేటిఉదయం తుఫాన్ ఎక్స్‌ప్రెస్‌లో పాట్నాకు తీసుకువెళ్లారు. మార్గమధ్యంలో వరిగా లేనందున ఛార్జరు విమానాశ్రయానికి రాడం సాధ్యంకాకపోయింది. అనేక మంది పార్లమెంటు సభ్యులు రైలు స్టేషనుకు వెళ్లి తమ శ్రద్ధాంజలి ఘటించారు.

లోక్‌సభ మాజీసభ్యుడు శ్రీ మహేశ్ ప్రసాద్ సిన్హామృతికి సెంట్రల్ అసెంబ్లీ మాజీసభ్యులు శ్రీ ధర్మేంద్ర కాంతలహరి చౌధురీ మృతికి లోక్‌సభ నేడు శ్రద్ధాంజలి ఘటించింది.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి, సభాపతి శ్రీ ధిల్లాన్‌లు ప్రసంగించిన తరువాత వివిధ పార్టీలవారు వారి గుణవిశేషాలను ప్రస్తుతిస్తూ ప్రసంగించారు. చనిపోయిన వారిపట్ల గౌరవ సూచికంగా లేచి నిలబడి ఒక నిముషం మౌనం పాటించారు.

శ్రీ చౌధురి శ్రీ మోతీలాల్ నెహ్రూలతో పరిచయం కలవారని, దేశ విభజన సమయంలో పాకిస్తాన్‌లోని తమ గ్రామంలోనే ఉండిపోదలచారని. ప్రధాని అన్నారు. బంగ్లాదేశ్ ప్రజలకు సేవచేసిన వ్యక్తి ఆయన అని ప్రధాని ప్రశంసించారు.

దేశ ఖ్యాతిగాంచిన వ్యక్తి శ్రీ సిన్హా అని, ఆయన రచనలు తదితర కార్యక్రమాలలో పాల్గొన్న వారని ప్రధాని అన్నారు.

శ్రీ దశరథ దేవ్ (మి. క.) శ్రీమతి ఎస్ మిత్రా (సం. కాం.) శ్రీ ఎస్. ఎం. బెనర్జీ (ఇం,) డా. ఎల్. ఎస్. పాండే (జ. సం.) శ్రీ జి. విశ్వనాథన్ (డి. ఎం. కె.) శ్రీ పీలూమోడి (స్వ) శ్రీ సుబ్రమణియన్ సర్వేదా (ఇం,) శ్రీమతి గౌడ్ ఫెలా (నాలిగేబాడ్) కూడా ప్రసంగించారు.

కొమ్మన మోలు యానాది కాలనీ

సాంఘిక సంక్షేమ డైరెక్టర్చే శంకుస్థాపన

బందరు, ఆగస్టు : 10 అవనిగడ్డ పంచాయితీసమితిలోని కొమ్మనమోలు వద్ద యానాది కాలనీకి సాంఘిక సంక్షేమశాఖ డైరెక్టరు శ్రీ ఎం. శ్రీరాములు శంకుస్థాపన చేశారు.

యానాదులు కష్టపడి పని చేసి కాలనీ నిర్మాణం పూర్తి చేయాలని డి. ఆర్. ఓ. శ్రీ జి. కుమారస్వామిరెడ్డి చెప్పారు.

పరిషత్ కార్యదర్శి శ్రీ ఆర్. రాఘవరాజు అధ్యక్షత వహించారు. సమితి అధ్యక్షులు శ్రీ ఎం. వి. కృష్ణారావు అతిథులకు స్వాగతం చెప్పారు.

ఆవనిగడ్డలో సాంఘిక సంక్షేమ బాలుర హాస్టలుకు కూడా శ్రీ శ్రీరాములు శంకుస్థాపన చేశారు.

హరిజనులకు గిరిజనులకు తమ సంవత్సరం యిళ్ళ స్థలాలు యివ్వడానికి ఒకట్విర కోట్ల రూపాయలు ప్రభుత్వం వారు పెడుతున్నారు

సమితి ఉపాధ్యక్షుడు శ్రీ కె. కె. పెరనూరు సంతరు సమర్పణ చేశారు.

ఇండోనీషియా కొత్త రాయబారి

న్యూఢిల్లీ, ఆగస్టు 10: ఇండోనీషియా కొత్తరాయబారి లెఫ్టినెంట్ జనరల్ శ్రీ ఎస్. టి. బహరాడినూర్ తన నియామక పత్రాలను నిన్న రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరికి అందజేశారు.

భారతదేశం, ఇండోనీషియా చాలాకాలం నుంచి స్నేహభావం సంపన్నులుగా, మరియు పొరుగుదేశాలుగా మెలగుతున్నాయని, రెండుదేశాలు సైనిక కూటాలకు దూరంగా ఉంటూ విలువిధానాన్ని అనుసరిస్తున్నామంటూ, నియామక పత్రాలు అందజేసేటప్పుడు రాయబారి పేర్కొన్నారు.

రెండు దేశాల మధ్య పెంపొందుతున్న సహకారం, పరస్పర ఆదాయాలకు పరస్పర లాభాలు, రెండు దేశాలు పొందగలవని, ప్రజాస్వామ్యం, శాంతి సహకారాల స్థాపనకు, రెండు దేశాలు కృషి చేయుగలవనే ఆశాభావాన్ని రాష్ట్రపతి, రాయబారికి స్వాగతం చెపుతూ వెలిబుచ్చారు.

—:o:—

తూర్పుగోదావరిలో సహాయ కార్యక్రమాలు

రు. 4 లక్షల మంజూరు

కాకినాడ, ఆగస్టు 10 : తూర్పుగోదావరి జిల్లాలోని అనావృష్టి ప్రాంతాలలో తక్కువ నీటిమట్టాలు యివ్వడానికి మూడు లక్షల రూపాయలు బావుల త్రవ్వకానికి, లుంబినీ పరిహార సహాయకార్యక్రమానికు నాలుగు లక్షల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని జిల్లా కలెక్టరు శ్రీ ఎల్. మాలకొండయ్య చెప్పారు.

బాంగ్లాదేశ్, నేపాల్‌ల మధ్య వాణిజ్య ఒప్పందం

వ్యాపార మళ్లింపు సహా అన్ని అంశాలపైన అంగీకారం కుదిరినట్లు వెల్లడి

ఖాట్మండూ, ఆగస్టు 10

భారత నేపాల్ దేశాల మధ్య కొత్త వాణిజ్య రవాణా ఒప్పందానికి సంబంధించి దీర్ఘ సంప్రదింపులు అనంతరం గతరాత్రి ఒక అంగీకారం కుదిరింది

ఒక దేశం గుండా మరో దేశపు వ్యాపారాన్ని మళ్లించే అంశంపై యింతవరకు ఎటూతేలని పరిస్థితి ఎట్టకేలకు ఒక కోవకు వచ్చింది. రవాణా వ్యవహారాలకు సంబంధించి భారతీయ వస్తువులకు నేపాల్ తన దిగుమతులలో ప్రాధాన్యత యివ్వాలని కూడ ఉభయదేశాల ప్రతినిధులు అంగీకరించినట్లు.

ఈ మేరకు ఒక ముసాయిదా రూపొందించారు. గతరాత్రి భోజనానంతరం చర్చలు తుదిరూపం దాల్చాయి. శుక్రవారం రాత్రి 2 గంటల దాకా యీ చర్చలు కొనసాగాయని భారతప్రతినిధివర్గం నాయకులు శ్రీ హెచ్. లాల్ చెప్పారు. ఈ చర్చలలో అధికాంశం వ్యాపార మళ్లింపు విషయాలే ప్రస్తావనకు వచ్చింది.

నేపాల్ ప్రతినిధివర్గ నాయకులు అయిన శ్రీ పుష్కరదాస్ పంత్ చర్చల అనంతరం శ్రీ లాల్ ఉభయ దేశాల సంతృప్తికరంగా అంగీకారం కుదిరిందని అన్నారు

ఫెరర్ పారసత్వ సమస్య భారత ప్రభుత్వానికి నివేదన

హైదరాబాద్, ఆగస్టు 10: గోడర్ ఫెరర్‌ను భారతీయ పౌరసత్వం ఇచ్చే సమస్యను భారత ప్రభుత్వానికి నివేదించామని నిన్న శాసనసభలో రాష్ట్ర హోంశాఖ మంత్రి శ్రీ జలగం వెంగళరావు ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. శ్రీ ఫెరర్ ఇంకా ఉండుట వాంఛనీయంగానిదని అనంతపురం రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు అభిప్రాయ పడ్డారని సమర్థనకు నిమంచి పని చేస్తున్నారు కనుక అయిన కొండయ్యలో ఎట్టి అభ్యంతరం లేదని జిల్లా కలెక్టరు అభిప్రాయపడ్డారని, శ్రీ వెంగళరావు చెప్పారు.

పౌరసత్వంకై శ్రీ ఫెరర్ కోరికతోపాటు ఇద్దరి అభిప్రాయాలు కూడా భారత ప్రభుత్వానికి నివేదించామని శ్రీ రావు చెప్పారు.

గొల్లగుంట సర్పంచ్‌పై విశ్వాసరాహిత్య తీర్మానం

కాకినాడ, ఆగస్టు 10: తూర్పుగోదావరి పెద్దాపురం తాలూకా గొల్లగుంట గ్రామ సర్పంచ్ శ్రీ డి. శ్రీరాములును పదవి నుండి తొలగించ జిల్లా కలెక్టరు శ్రీ విల్. మాలకొండయ్య నోటిఫికేషను జారీ చేశారు. ఆయన పదవి విశ్వాసరాహిత్య తీర్మానం నెగ్గింది. ఉపసర్పంచుకు బాధ్యతలు అప్పగించవలసిందిగా శ్రీ డి. శ్రీరాములును కోరారు. (స్వ. వి.)

నేతాజీ సజీవులే

కర్నూల్ బి. రామచంద్రరావు సాక్ష్యంలో వివరణ

పురి, ఆగస్టు 10: నేతాజీ అదృశ్యం అయిన విషయం పై దర్యాప్తు చేస్తున్న షాస్త్రి సంఘం ఎదుట కర్నూల్ బి. రామచంద్రరావు అనే నేతాజీ సన్నిహిత వ్యక్తి నిన్న సాక్ష్యం చెప్పారు. నేతాజీ సైగాన్ విమానాశ్రయంలో సజీవులుగా దిగారని తాము ఆదే విమానంలో ప్రయాణం చేశామని విమాన ప్రమాదంలో అయిన మరణవార్త కేవలం ఒక పడవం ప్రకారం సృష్టింపబడ్డదని అయిన చెప్పారు.

డా. బి. రామచంద్రరావు ఒప్పుడు లజాద్ హిందీ ప్రభుత్వం ఛార్జి అఫేర్స్‌గా వ్యవహరించేవారు.

నేతాజీతో పాటు అనాడు సైగాన్‌లో అత్యవసరంగా దిగిన విమానంలో తాను కొంత మంది జపాన్ జర్మన్ దేశాలకు చెందిన గూఢచారి శాఖ అధికారులు కలసి ప్రయాణం చేశామని శ్రీ రావు చెప్పారు.

అయిన చెప్పిన వివరాలు ఈ విధంగా వున్నాయి సైగాన్‌లో విమానం ఆగగానే నేతాజీ బోస్ లూరువురు అందులోనుండి దిగారు. అయిన కూడా భారత జాతీయ సైన్యానికి చెందినకర్నల్ హబీబుర్ రెహమాన్ లేరు.

నేతాజీ విమానం ప్రేల్చి వేయబడినవార్తను స్వయంగా నేతాజీయే ఒక అత్యవసర సైనిక స్థావరం కార్యాలయంలో వుండి అందుకున్నారు. నేతాజీని జపాన్ సైనిక బారకాసుల వద్దకు ఆనాడు తీసుకునిపోయారు. ఆయన అప్పుడు తీవ్రమైన రక్తపుపోటుతో బాధ పడుతున్నారు. ఒక రోజంతా ఎవరితోను మాట్లాడలేదు.

నేతాజీ అక్కడ నాలుగు రోజులున్నారు. అటుతరువాత ఒక జలాంతర్గామి సైగాన్ అత్యవసర సైనిక స్థావరం లేదుకు తీసుకొని రాబడ్డది. దీనిలో రష్యా చేరుదామనుకున్న నేతాజీకి ఇలా తర్గామి చోదకుడు: ఒక ప్రశ్నకు జవాబుగా అదృశ్యం బాగుంటే రష్యాలేరు కుంటామని అని చెప్పారు.

నేతాజీకి జపాన్ గూఢచారి శాఖ వార్తల ద్వారా షానవాజ్‌ఖాన్ ఆజాద్ హింద్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా గూఢచారి పనులు చేస్తున్నారన్న విషయం నేతాజీకి తెలిపింది. దానిపై దర్యాప్తుచేయమని మొదట తనని నేతాజీ కోరారని కర్నల్ రావు చెప్పారు.

నేతాజీకి సంబంధించిన అప్పటి విశేషాలన్నీ తమ డైరీని 1953 లో భారత దేశానికి వెందిన ప్రభుత్వ ఉన్నత అధికారి తమవద్ద లాగివేసుకున్నారని కూడా కర్నల్ రావు చెప్పారు.

ఒరిస్సా ఐ. ఎన్. ఎ. సంఘం అధ్యక్షులు శ్రీ గ. కె. భున్యా కూడా నిన్న సాక్ష్యం యిచ్చారు.

1943లో నేతాజీని తాము రంగూన్‌లో కలుసుకున్నామని చెప్పారు. నేతాజీ సజీవులే వున్నట్లు అటు తరువాత తాము విన్నామని కూడా ఆయిన చెప్పారు.

తూర్పురైల్వే వ్యాగనుల కేటాయింపు

వ్యవస్థ సంఘం సంక్షిప్తభోజ అభ్యర్థన

న్యూఢిల్లీ, ఆగస్టు 10: తూర్పు రైల్వేలో వ్యాగనుల పగుర్గోట్టే సంఘటనల పెరుగుదల పై దర్యాప్తుకు ఉన్నతాధికార సంఘాన్ని నియమించాలని నేడు లోక్‌సభలో శ్రీ పి. ఆర్. దాసుమున్షీ కోరారు. అందులో జోక్యం గల రాజకీయ పార్టీలు బయటపడతాయన్నారు.

సంఘం నియమించడం వల్ల అంతగా ప్రయోజనం ఉండదని రైల్వేమంత్రి శ్రీ కె. హనుమంతయ్య సమాధానం చెప్పారు. లోగడ ఎన్నడూ తీసుకోనటువంటి తీవ్ర చర్య రైల్వే వారు తీసుకోవలసి వస్తున్నదన్నారు.

కాకినాడ, ఆగస్టు 10 : శ్రీ జంధ్యాల రవించిన ఏక్ దిన్ కా సుల్తాన్, తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ శ్రీ ఎల్. మాలకొండయ్య వ్రాసిన పదహారణాల ఆంధ్రుడు నాటికలను విజయవాడ కళాభారతివారు యిక్కడి సూర్య కళామందిరంలో ప్రదర్శించారు. కాకినాడ రోటరీ, లైన్సుక్లబ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో ఈ ప్రదర్శన జరిగింది.

ఏ. ఆర్. ప్రభుత్వ కళాశాల విద్యార్థి బి. కామేశ్ మ్యాజిక్ ప్రదర్శన గావించారు.

కళాభారతి కళాకారులకు జిల్లాకలెక్టరు శ్రీ మాల కొండయ్య బహుమతులను అందజేశారు. (స్వ. వి.)

భారత్-పాక్ సమస్యపై ఉథాంట్‌తో రోజర్స్ చర్చ

రాజకీయ ప్రాధాన్యం కలదని పరిశీలకుల భావన

న్యూయార్క్, ఆగస్టు 10: భారత్, పాకిస్తాన్ సమస్యపై అమెరికా విదేశాంగ మంత్రి విలియమ్‌పీ రోజర్స్ నిన్న యిక్కడ సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్‌తో రెండు గంటలసేపు చర్చించారు.

ఈ చర్చలు కొనసాగించాలని వీరు నిర్ణయించారు. మొదట సమావేశానంతరం శ్రీ రోజర్స్ విలేకరులతో మాట్లాడుతూ పాకిస్తాన్‌లో నెలకొన్న విషమ పరిస్థితి పట్ల మానవతా దృక్పథంతో ఆలోచించి చర్చించామని తెలిపారు.

రాజకీయ సమస్యలను కూడా చర్చించామన్నారు. పాక్‌యుద్ధక్షేత్రంలో సమితి నిర్వహించదగు ముఖ్యమైన పాత్రగురించి తాను ఉథాంట్‌తో మా స్నేహితులన్నారు.

సమితి దృష్టిలో పూర్తిగా తోడ్పడగలమని తాను ఉథాంట్‌కు హామీ యిచ్చామని రోజర్స్ చెప్పారు.

ఈ సమావేశంలో రోజర్స్‌తోపాటు, అమెరికా విదేశాంగశాఖ ఉపమంత్రి శ్రీ జోసెఫ్ సిస్కో కూడా పాల్గొన్నారు.

భారత్ రష్యాల మధ్య ఒప్పందం కుదిరిన సమయంలో రోజర్స్, ఉథాంట్ వద్దకు వెళ్ళడాన్ని రాజకీయ ప్రాధాన్యంగల ఉదంతంగా పరిశీలకులు భావిస్తున్నారు.

పార్వతీపురంలో కవి సన్మానాలు

పార్వతీపురం, ఆగస్టు 10: పార్వతీపురం పబ్లోరియా జాబ్లీక్లబ్‌వారు శ్రీ టి. వి. ఎస్. రమణవర్మ అధ్యక్షతను సమావేశమై గంటూరు జిల్లాకు చెందిన కవి శ్రీ చెన్నపల్లి సుబ్బారావును సన్మానించారు. క్లబ్‌వారు రు. 58 నగదు బహూకరించారు. కవి కొన్ని కవితలను చదివి వినిపించారు. క్లబ్ కార్యదర్శి శ్రీ జి. తిరుపతిరావు పాల్గొని సమర్పణచేశారు.

ఇతర దేశాలతో కూడా స్నేహ ఒప్పందాలు

వాజ్‌పాయ్ సూచన : భారత్—సోవియట్ మైత్రి పటిష్టీకరణ కృషిపట్ల హర్షం

నూఢిల్లీ, ఆగస్టు 10: భారత్, సోవియట్ యూనియన్‌ల మధ్య స్నేహ సంబంధాలను పటిష్టం చేయడానికి జరిగే కృషిపట్ల జనసంఘం అధ్యక్షుడు శ్రీ వాజపాయ్ నిన్న యిక్కడ హర్షం వెలిబుచ్చుతూ, అయితే ఉభయదేశాల మధ్య కుదిరిన ఒప్పందం, బంగ్లాదేశ్ పై భారత్ తనంత తానుగా ఒక నిర్ణయం చేయడానికి అవరోధమైనట్లయితే, ఈ ఒప్పందంవల్ల మనంపొందిన ప్రయోజనం కన్నా కోల్పోయినదే ఎక్కువనిపిస్తుందని పేర్కొన్నారు.

బంగ్లాదేశ్‌ను గుర్తించడంకోసం 17 వందల మందికి పైగా జనసంఘ కార్యకర్తలతో అరెస్టు కావడానికి ముందు బహిరంగ సభలో ప్రసంగిస్తూ, యితర దేశాలతో కూడా ఈ విధమైన స్నేహ ఒప్పందాలు కుదుర్చుకోవడానికి భారత్ చర్యలు గైకొనాలని ఆయన కోరారు,

స్నేహ సాధ్య కృషివల్ల భారతదేశం ఏదో ఒక అగ్రరాజ్యానికి భృత్యదేశంగా తయారు కాకుండా జాగ్రత్త వహించాలని ఆయన హెచ్చరించారు సోవియట్ రష్యాతో స్నేహం భారత్ అంతరంగిక విధానాలపై ఎలాంటి ప్రభావం చూపరాదని ఆయన కోరారు.

భారతదేశంలోని మితవాద కమ్యూనిస్టులు పాలకపక్షాన్ని, పరిపాలనా వ్యవస్థనే త్రోసి రాజనడానికి ఈ ఒప్పందాన్ని ఉపయోగించుకోగలిగినట్లయితే ప్రజాస్వామిక వ్యవస్థ అంతమై పోయినట్లేనని ఆయన అన్నారు.

కొత్త కాంగ్రెస్ సభలోను, ప్రతిపక్ష నాయకులతో సమావేశంలోను ప్రధాని చేసిన ప్రసంగాలు బంగ్లాదేశ్‌ను గుర్తించాలన్న సంకల్పం ప్రభుత్వానికి లేదని స్పష్టం చేస్తున్నాయని ఆయన చెప్పారు. ప్రజలను అంధకారంలో వుంచే బిరుదులు, బంగ్లాదేశ్‌ను గుర్తించడానికి తాను సుముఖమా వ్యతిరేకమా ప్రభుత్వం స్పష్టం చేయాలని ఆయన కోరారు.

బంగ్లాదేశ్ మంచి ఎన్నికైన ప్రజా ప్రతినిధులతో రాజకీయ పార్టీలన్నింటినీ యూఖ్యోలాన్ బంధించివేసినందున, సోవియట్ విదేశాంగ మంత్రి శ్రీ గ్రోమికో రాజకీయ పక్షాలకి యిస్తున్న ప్రాధాన్యం అర్థం కాకుండా వున్నదని శ్రీ వాజపాయ్ అన్నారు

బంగ్లాదేశ్‌ను గుర్తించాలన్న ప్రతిపాదనను శ్రీ గ్రోమికో రాకవల్ల ప్రభుత్వం శాశ్వతంగా పక్కకి నెట్టివేయగలదన్న ఆందోళనను ఆయన వ్యక్తం చేశారు.

ఒప్పందంవల్ల చరిత్రసిద్ధ హారం

భారత్ సోవియట్ ఒప్పందం, పాకిస్తాన్ రెండాల పట్ల అమెరికా చూపుతున్నమొగ్గుకు భారత్ భద్రతకు భంగకరంగా కొత్తకూటమి ఏర్పాటుకు తగు సమాధానమని భారతీయ క్రాంతిదళ్ అధ్యక్షుడు శ్రీ చరణ్‌సింగ్ నిన్న లక్నోలో పేర్కొన్నారు.

వివిధ వినాశకి వ్యతిరేకం

రజాకార్ విగ్రహ

భారత్—సోవియట్ యూనియన్ ఒప్పందం వివిధ వినాశకి నిరుద్ధమని, గుజరాత్ (సంస్థా)పి.సి.సి. అధ్యక్షుడు శ్రీ శివజాబాయ్ నిన్న అహ్మదాబాద్‌లో పేర్కొన్నారు. దేశ భవిష్యత్ విషయంలో ఈ ఒప్పందం దీర్ఘకాలిక పరిణామాలు కలుగజేస్తుందని ఆయన చెప్పారు.

ప్రభుత్వం గత మూడు మాసాల కాలంలో విదేశాంగ విధానాన్ని గందరగోళం చేసివేసిందని ఈ అనిశ్చిత పరిస్థితిని చరిత్ర క్షమించదని ఆయన అన్నారు.

శ్రీనగర్ పి. సి. సి. అధ్యక్షుని హర్షం

భారత్‌కు నిజమైన మిత్రదేశం రష్యా అని సంతోషకరి బుజువైందని, దేశంలోని మతాతీత, ప్రజాస్వామిక, సోషలిస్టు శక్తులను ఈ ఒప్పందం బలపర్చిందని కాశ్మీర్ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ మీర్‌ఖాసిం పేర్కొన్నారు.

షేక్ ముజిబుర్ రహమాన్ విచారణ

నేడే ప్రారంభం

న్యూఢిల్లీ, ఆగస్టు 10: ప్రత్యేక సైనిక ట్రిబ్యునల్ సమక్షంలో షేక్ ముజిబుర్ రహమాన్‌పై రేపు విచారణ పరుస్తారని ఇస్లామాబాద్ ప్రభుత్వం ప్రకటించింది. పాకిస్తాన్‌పై యుద్ధం ప్రకటించారన్న అరోపణపై ఆయనను విచారణ చేస్తారు.

ఈ విచారణ రహస్యంగా జరుగుతుందని, వ్యవహారాన్ని రహస్యంగా ఉంచుతారని పాకిస్తాన్ యాలను తెలియజేసే ప్రకటన పేర్కొంటున్నది.

న్యాయశాస్త్రసంప్రదాయమే సాకల్యాన్నింటిని ఆయనకు కలుగచేస్తారు. అయితే ఆయన తరపున పెట్టుకోదలచిన న్యాయవాది పాకిస్తానీయుడయి ఉండాలి.

ఉపాధ్యాయులకు ప్రత్యేక విజ్ఞప్తి

ఉపాధ్యాయుల జీతపు విరమణ సమస్యపై సుప్రీంకోర్టు తీర్పునందు విజ్ఞప్తి అంచబడని అంశములపై మరల హైకోర్టులోనే న్యాయము పొరకు మీ హక్కులు పరిపరచుకొనగల అవకాశము వచ్చినందులో జిల్లా పరిషత్, సమితులు, గవర్నమెంటు హైస్కూలు టీచర్లు పనిచేయు ఉపాధ్యాయుల తరపున వేసిన రిట్లు అడ్మిట్ అయ్యి ఆర్డర్లు వచ్చినవి. మరియు 1959 సం. తరువాత ప్రభుత్వము స్వాధీనము చేసుకున్న పాఠశాలలోని టీచరు మేనేజర్లకు, హెడ్‌మాస్టర్లకు, ఉపాధ్యాయులకు తమ పదవి 60 సంవత్సరములు కావలయునను కోరుచు వేసిన రిట్లకు స్టే ఆర్డర్లు వచ్చినవి.

మా సంస్థ తరపున అనేక రిట్లు దాఖలు చేయగా అడ్మిట్ అయి G. O. 2219 తమిళ నిలుపుదల చేసినంతలో ఉద్యోగములో ఉన్నవారిలు కోరుకొనింపబడు మరియు కొన్ని సంస్థలలో రిటైరు అయినవారు కూడా పదవిలో చేర్చుకొనుటయు తటస్థించినది. కనుక రిటైరు అయినవారికు కూడా మరల ఉద్యోగము నందుచేరుటకు అవకాశము వున్నది. మా సంస్థ భవనమునందు ఆగస్టు 15వ తారీఖు సాయంత్రము 3 గంటలకు ఉపాధ్యాయుల రిటైర్‌మెంట్ సమస్యపై ఉపాధ్యాయుల నాయకులు పలువురు ప్రసంగించెదరు. మా సంస్థ గౌరవ అధ్యక్షులు ఎన్. భక్తవత్సలం, M.A.L.L.B., పంచిటిబట్టుంగారు పాల్గొనెదరు. 9వ బ్యాచ్ రిట్లు ఆగస్టు 20వ తేదీన వేయుటకు నిర్ణయము. పేద, హరిజన ఉపాధ్యాయుల మా ఉచితసేవను గ్రహించగలరు. కనుక మా సంస్థనందు చేరి ఉపాధ్యాయులు తమ హక్కులను రక్షించుకొన గలరు. మీరు వివరములు కోరిన వెంటనే మా బర్బులపై మీకు కావలసిన వివరములు పంపగలము.

గొరిపర్తి సుబ్బిక్కాలు.

పోస్ట్ నెం. 642.
భక్తవత్సలుల పేటి,
గోడుగు పేట,
మచిలీపట్నం.

కార్యదర్శి,
ఆంధ్ర ప్రదేశ్ ఎయిడ్ సొసైటీ (రిజిస్టర్డ్),
ఎ. పి. టీచర్సు అండ్ టీచర్స్ మేనేజర్సు అసోసియేషన్ (రిజిస్టర్డ్).

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

(ప్రజాపనుల శాఖ)

టెండరు నోటీసు (రెండవ పిలుపు)

శ్రీకాకుళంజిల్లా, పాతపట్నం తాలూకాలోని వంశధార నదిమీద గొట్టా వద్ద బారేజి కట్టుటకు సీలువేసిన టెండర్లు పి.డబ్ల్యు.డి. రిజిస్టరు క్లాసు 1 కంట్రాక్టర్లు, పేరు పడిన కంపెనీల వద్దనుండి నిర్ణీత ఫారములో కోరబడుచున్నవి. టెండరు లెక్క, డిపాజిట్సు వివరములు ఈ దిగువ నుదహరించబడినవి.

పని పేరు	టెండరు నోటీసు నంబరు	పరవత్తు సొమ్ము	టెండరు ఫారము అమ్మే తేదీ	టెండరు ఫారము ధర సేలు టాక్స్ కలిపి	టెండరు దాఖలు చేయు తేదీ	టెండరు ఫారం ఇచ్చు స్థలము
వంశధారనదిమీద గొట్టా వద్ద బారేజి కట్టుట—పాతపట్నం తాలుకా, శ్రీకాకుళం జిల్లా.	13-10-71	రు. 3 లక్షలు	30-9-71 మరుసటి పనిదినము	36 రు. 103	4-10-71	6-9-71 తరువాత

టెండర్లు సూపరింటెండింగు ఇంజనీరు పి.డబ్ల్యు.డి. శ్రీకాకుళం సర్కిలు, శ్రీకాకుళం, వారి కార్యాలయమునకు తే 13—10—71 ది సాయంకాలము 4—00 గంటలకు అందునట్లుగా పంపవలెను. టెండర్లు అదే రోజున సాయంకాలము 4—30 గం.లకు హాజరైన టెండరుదారులు లేక వారి ఏజెంట్లు సమక్షములో తెరువబడును.

పనికి సంబంధించిన టెండరు పత్రములు సూపరింటెండింగు ఇంజనీరు వారి కార్యాలయములో పని చేయు వేళలందు తే 6—9—71 ది నుండి తే 4—10—71 ది వరకు ప్రతి ఒక్కంటికి రు. 103—లు (అక్షరములో నూటమూడు రూపాయలు) రుసుము చలానా ద్వారా ఎగ్జిక్యూటివు ఇంజనీరు, వంశధారా ప్రాజెక్టు డివిజను, హిరమండలంకు చెందునట్లుగా పి. డబ్ల్యు. 3 అదర్ రెమిటెన్సు ఎకౌంటుకు చెల్లించి, చలానాను దరఖాస్తుకు జతపరచి పొందవచ్చును. చలానా లేని దరఖాస్తులు చెల్లనేరవు. టెండరు పత్రములు పోస్టు ద్వారా పంపబడవు. టెండరు షెడ్యూలు ఫారములు టెండరు దాఖల్లు స్వయముగా ఈ ఆఫీసులో పొందవలెను. ఈ టెండరు పత్రమునకు చెల్లించు మొత్తం రు 103—లు వాపసు ఇవ్వబడవు.

టెండరు పత్రములకు దరఖాస్తు తే 4—10—71 ది లోపునా అందునట్లుగా పంపించవలయును. సాధారణముగ తే 4—10—71 ది దాటి వేసిన దరఖాస్తులు అంగీకరించబడవు.

ధరావత్తు సొమ్ము రు. 10,000 పి.డబ్ల్యు.డి. రెవిన్యూ డిపాజిట్ హెడ్‌కు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, వంశధారా ప్రాజెక్టు డివిజను, హిరమండలంకు చెందునట్లుగా టెండర్ చలానా రూపములోను, మిగిలిన దానికి బ్యాంకు గ్యారంటీ రూపములోను అంగీకరించబడును.

సూపరింటెండింగు ఇంజనీరు, పి.డబ్ల్యు.డి. శ్రీకాకుళం సర్కిలుకు కొన్ని లేక అన్ని టెండర్లను కారణము తెలియపర్చ నవసరము లేకుండగానే తిరస్కరించుటకు అధికారమున్నది.

(సం) డి. సంజీవరాజు,
సూపరింటెండింగు ఇంజనీరు పి. డబ్ల్యు. డి.,
శ్రీకాకుళం సర్కిలు, శ్రీకాకుళం.

భారత ఆర్థిక వ్యవస్థలో బిఇఎల్

విదేశమారకపు పొదుపు 1957-58 సం. లో 14 లక్షల రూపాయలనుండి



1970-71 సం. లో 1969 లక్షలకు పెరిగింది

ఇదీ బిఇఎల్ సాధించిన ప్రగతి

13 ఏండ్లలో నూరింతలు వృద్ధి

వాస్తవంగా బిఇఎల్ దేశంలో తయారైన సామగ్రిని మరీ దేశీయ ప్రాసిణ్యాన్ని, పరికరాలలోను, విడిభాగాలలోను అంతకంతకు అధికంగా ఉపయోగిస్తూ దిగుమతులను తగ్గించుటలో తోడ్పడుతోంది. దీనివలన దేశానికి అతి ముఖ్యమైన విదేశమారకం ఆదా అవుతోంది. దేశంయొక్క విదేశ వ్యాపార పరిస్థితి మెరుగవుతోంది. ఇంతవరకు బిఇఎల్ దేశానికి 8292 లక్షల రూపాయలు విదేశ మారకాన్ని పొదుపుచేసింది.

ప్రతిరోజూ అనేక విధాల బిఇఎల్ మీకు ఇతోధికంగా సేవ చేస్తున్నది.

భారత్ ఎలెక్ట్రానిక్స్ లి.
రిజిస్టర్డ్ ఆఫీసు: జాలహళ్ళి, బెంగళూరు-13

AIYARS-BEL-721 TEL

గంటల పంచాంగం

శ్రీ విరోధికృత్ సం. శ్రావణ బ. పంచమి 1971 వ సం. ఆగస్టు 11, బుధవారం
నుండు : బ. పంచమి ఉ. 10.16, రేవతి : సా. 7.31. వర్జ్యం : ఉ. 8.31 మొదలు 9.59 వరకు.

1971వ సం. ఆగస్టు 12, గురువారం
నుండు : బ. షష్ఠి : ఉ. 7.39, సప్తమి తె. 5.23 : అశ్విని సా. 5.51, వర్జ్యం : మ. 2.08 మొదలు 3.37 వరకు. దు. 2.56 మొదలు 4.27 వరకు.

ఆంధ్రపత్రిక

ఒకరులేయని యొకరించిన
నరవర యుత్పేయము తన మనంబునకగు దా
రులకు నవి సేయకునికి
పరాయణము నరవ ధర్మప్రవచముల కెల్లన్
(మహాభారతము)

శ్రీ విరోధికృత్ సం. శ్రావణ బ. పంచమి
బుధవారం

రష్యాతో సంధి

పాకిస్తాన్ భారతదేశాల మధ్య యుద్ధం తప్పనిస్థితిలో, ఆ యుద్ధంలో పాకిస్తాన్ తరపున చైనా చేయి చేసుకొంటే తమ తుస్సం ఉంటామ్ము, 1962లో చైనాకు సహాయం చేయము అని అమెరికా భారతదేశాన్ని హెచ్చరించి ఉన్నట్లు వార్త. పాకిస్తాన్ వైపు తరం నుంచి రష్యా భారతదేశాల మధ్య ఇటువంటిది ఏదో సంభవం కావచ్చునని అనిపిస్తూనే వచ్చింది. అయితే అది ఇంతటి విస్తృతమైన—12 అధికరణాలు గల సంధి రూపంగా పరిణమిస్తుందని అట్టే మంది అనుకొని ఉండరు. నిజానికి, ఇప్పుడు ఆ సంధి కుదిరి అది ప్రకటింపబడిన నంతరం కొందరు కొందరు చేస్తున్న వ్యాఖ్యానాలను బట్టి చూస్తే, కనీసం కొందరికైనా దేశంలో ఇంతదూరం జరగడం అనివార్యమే అని అనిపించడం గోచరిస్తుంది. ఆ రకమైన భావం పడటానికి కారణం ఉంది. 1956 లో బ్రిటన్, ఫ్రాన్స్, ఇజ్రాయిల్ సూయజ్ కాలువ మీదకు దండయాత్రను మొదలు పెట్టినప్పుడు, రష్యా అమెరికాలు చేసిన హెచ్చరికలతో చరిత్రలో ఒక విపరీత ధోరణి అక్కడికి అక్కడ ఆగిపోయింది. ఇప్పు భారతదేశం విషయం ఏ జ్యం అయినా విపరీతాని తలబెడితే, అప్పుడు-ఇటువంటి సంధితో నిమిత్తం లేకుం అటువంటి హెచ్చరిక సరిపోయి ఉండేది కదా అని ఆరకం వ్యాఖ్యాత భావిస్తూ ఉండవచ్చు.

ఏమైనా దేశానికి ప్రస్తుతం పాకిస్తాన్ బెదిరింపు మూలంగా అమెరికా హెచ్చరికల మూలంగా ఏర్పడిన పరిస్థితిలో ఒప్పందం ఒక ఊరటను కలిగిస్తుందనడంలో సందేహం ఏమీలే . ఒప్పందంతో భారతదేశపు విదేశాంగ నీతి ఏ నేమి, ఇతర తంత్రతర విధానాలలో నేమి, ఒక కొత్త మలుపు ప్రారంభం అ నడనవచ్చు అంతే. క ఇంతవరకు దేశం అనుసరిస్తూ వచ్చిన పద్ధతిలో విబంధ విధానం ఘనపాతం కాలేదని కూడా ఇందువల్ల ఒక విధంగా స్పష్టపడుతున్నది.

ప్రధాన మంత్రి శ్రీ తిగంధి ఏమి, విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ ఏమి ఆ విబంధ విధానం చెక్కు చెదరకుం అట్లాగే ఉన్నదని స్పష్టం చేసి చెబుతున్నారు. రష్యాతో—ఆ విధానం విషయంలో తగ్గు చేసి ఏమీ లేదని అన్నట్లు కూడా చెప్పబడుతున్నది. అంతేగాక ఈ కుదుర్చబడిన ఒప్పందంలో కూడా ఆ విబంధ విధానం విషయం ప్రస్తావించబడింది. అది అంతా నిజమే. ఏ ప్రపంచంలో ఒక రక్షణ మండలం అధినేత్త దేశంలో రక్షణ సంబంధ న ఒప్పందం నికి దిగినప్పుడు దాని పరిణామం అన్నది — విబంధ విధానం మీ పడటం ఎట్లా ఉంటుంది? ఇటువంటిది ఏదో ఒక పరిణామం అ దు లో పడం కూడా కొంతవరకు సమర్థనీయమే నన్న ధోరణిని కొందరు అప్పుడే వ్యక్తం చేస్తున్నారు. ఎందుచేతనంటే ఏ విధానంగాని నిర్జీవరాలుగా రాయి వంటిది. పిడి పడం ఉండ కూడదు. శ్రీ నెహ్రూ నాడు విబంధ విధానం యొక్క అర్థం ఒక్కటేగా ఉంది. కాలం గడిచి దాని అర్థం స్వల్పం అవుతూ వచ్చింది.

ఇప్పుడు విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ చెబుతున్న దానిబట్టి మారిపోతూ ఉన్న ప్రపంచంలో ఎటువంటి విధానంలోనైనా మార్పు అవసరం అవుతుందని, కున విబంధ విధానం అట్లా మారే లక్షణం కలిగింది అని అనుకోవలసి వస్తున్నది. అంతేగాక ఆ మార్పు యొక్క పరిణామమే ఈ కుదిరిన రష్యా — భారత్ శాంతి స్నేహము, సహకార సంబంధమైన ఒప్పందం అయి ఉండవచ్చునని కూడా అనిపిస్తుంది.

ఈ ఒప్పందం పూర్తి భారతదేశం, రష్యాలకు పరిమితమై ఉంది. ఒక విధమైన దురాక్రమణ నిరోధకమైన లక్షణమే గాక, పరస్పర సహాయ పద్ధతులు కూడా ఒప్పందం వివరింపబడినాయి ఇది ఆమోదింపబడినప్పు — ఇరవై సంవత్సరాలు అమలులో ఉంటుంది. తర్వాత జరగవలసిన విషయాలు కూడా ఆ ఒప్పందం వివరింపబడినాయి. అంతటి వివరంగా ఒప్పందం ఉన్నా ఆ ఒప్పందం యొక్క తక్షణ ఫలితాలను దీర్ఘకాలిక ఫలితాలను ఇంకా లోతుగా అధ్యయనం చేసి గాని ఇది ఇది అవి చెప్పడం కుదరదు. ఒక విధంగా మూస్తే అరబ్ రిపబ్లిక్‌తో రష్యా కుదుర్చుకున్న శాంతి. స్నేహం ఒప్పందం సమాంతరంలోనే ఇది కూడా ఉన్నట్లు కన్పిస్తుంది. ఒప్పందం లక్షణము, ప్రయోజనము భారతదేశము, సోవియెట్ రష్యాల స్వప్రయోజనాలకు అనుకూలమైనవి. ఉన్నవే అనుకున్నా ఇప్పుడు భారతదేశం కొన్ని త్యాగాలు పడవలసిన అవసరం కూడా కన్పిస్తున్నది. ప్రపంచంలో అనేక దేశాలు ఉన్నాయి. అందరితోనూ స్నేహపూర్వక సంబంధాలు ఏర్పడే విధానం ఉండాలి దేశంయొక్క ఆర్థికాదిక పరిస్థితి బహు ఇతర దేశాల సహాయానికు అవసరం అయి ఉండడం—అన్నవి శదమైన వారణాలుగా కన్పిస్తూనే ఉన్నాయి. కాబట్టి ఏదేశంతో ఏ ఒప్పందం కుదిరినా అది ఏ రకమైనవిధానికి భంజకం కూడదు. భారతదేశం ఉపగ్రహ జ్యంగా పరిణమిస్తున్నదన్న విమర్శకు తావు లేని విధంగా ఆ విధానాని రూపొందించుకొనడము సుస్పష్టం అయిన విధంగా పరిణమించి, పుణ్యానికి పుణ్యము, పురుషార్థానికి పురుషార్థము కూడా కలిసి గల స్థితి ఏర్పడగలదేమో అనిపిస్తుంది.



రాష్ట్ర విద్యామంత్రి శ్రీ పి. వి. నరసింహారావు హైదరాబాదులోని ఆంధ్ర సారస్వత పరిషత్‌లో 6 వ తేదీ సంస్కృత మహోత్సవ సభకు అధ్యక్షత వహించారు.

రాష్ట్రంలో అనావృష్టి పరిస్థితులు
శాసనమండలిలో సభ్యుల ఆందోళన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 10: రాష్ట్రంలో ఏర్పడిన అనావృష్టి పరిస్థితులను గూర్చి శాసన మండలి సభ్యులు పలువురు నేడు తమ ఆందోళనను వెల్లడించారు.

కొరత పరిస్థితుల నివారణకు ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకుంటున్నదని రెవిన్యూ మంత్రి శ్రీ పి. జగన్నారెడ్డి తెలిపారు.

ఉపాధ్యక్షుడు శ్రీ మతర్‌షా అధ్యక్ష స్థానంలో ఉన్నారు. రెండు గంటలు రాష్ట్రంలోని అనావృష్టిగూర్చి సభ్యులు చర్చించారు.

శ్రీ వై. వి. కృష్ణారావు అనావృష్టిపై చర్చను ప్రారంభిస్తూ 12వ సంవత్సరాలుగా యిలాంటి పరిస్థితి ఏర్పడలేదని మహారాష్ట్ర ముఖ్యమంత్రి చెప్పారని మైసూరు, మహారాష్ట్ర, ఆంధ్రకు యిదే పరిస్థితి ఉన్నదని అది తీవ్రఆందోళనను కలిగిస్తోందని తెలిపారు.

మొదట్లో కొంచెం వర్షాలుపడి తరువాత ఒక చుక్కకూడా పడలేదన్నారు, వెంటనే వౌకధర దుకాణాలను పెట్టాలని కోరారు. బద్వేల్, సిద్దవటం తాలూకాలలో వలస ప్రారంభమైనదని, ప్రత్తి కొండ, ద్రోణాచలం, ఆదోని తాలూకాలలో జనం తరగుజ్జుమీద ఆధారపడడం విచారకరమన్నారు.

పశుగ్రాసానికి కూడా కరవు ఏర్పడుతోందని భువనగిరి, రామన్నపేట తాలూకాలలో త్రాగడానికి నీరుకూడా లేదని కేంద్రం నుండి సహాయం పొందాలని ఆశిపక్ష సంభ్యాన్ని నియమించి పరిస్థితి సమీక్షించాలని కోరారు.

శ్రీ జూపూడి యజ్ఞనారాయణ (జ.సం) ప్రజలకు త్రాగడానికి నీరు, పశువులకు గ్రాసం, జనానివ తిండిగింజలు దొరికేవిధంగా చేయాలన్నారు. గ్రామాలలో ముందు మంచి నీరు దొరికే ఏర్పాటులు చేయాలన్నారు. చెరువుల పూడిక తీయించాలని గ్రామాలకు రస్తాలు వేయించాలని అందువల్ల పస్తులు కల్పించడం అవుతుందని చెప్పారు.

బావులులేని చోట్ల లారీలద్వారా మంచినీరు సరఫరా చేయాలని, వడ్డీలు తగ్గించాలని కోరారు.

శ్రీ టి. వి. కొండయ్య చౌదరి (స్వ) ఈసంవత్సరం రాత కరవును మరింత చేస్తున్నదని, పైబుతిబుతువనం రాలేదని, ముంగారుసైరులు పోయాయని క్యాపు నివారణ నిధి, సహాయచర్యలు ఏర్పాటు చేయాలన్నారు. క్యాపు నిధి క్రిందఉన్న రు 75 లక్షలు ఏవూత్రము చాలదని, కొంప అంటుకున్నాక బావి త్రవ్వినట్లు కాదన్నారు. శిస్తు తగ్గించనందువల్ల చాలదని తెలిపారు. రైతాంగాన్ని ఉద్ధరించడానికి వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. పశువుల పంటలబీమా అవసరమన్నారు.

శ్రీ కె. ప్రభాకరరెడ్డి (కొ. కాం) రెండు మాసాలుగా వర్షాలు లేనందువల్ల 21 జిల్లాలలో అనావృష్టి కలుగడం, క్యాపుం ఏర్పడుతున్న ప్రమాదం కనిపిస్తోందని, హైదరాబాదీతో కొన్ని చినుకులు పడ్డా జిల్లాలో ఒక చుక్క లేదని రస్తాల నిర్మాణం, కుంటల మరమ్మతులు జరిపించాలని కోరారు.

శ్రీ గుంటూరు భాపయ్య (అ. క.) పేదలకు పని కలిపించాలని పనులు శాఖల ద్వారా చేయించాలని కాంట్రాక్టులు కూడదని కోరారు. పుల్లీ కరవు రాకుండా ఉండే విధంగా కరవు నివారణ పనులు చేయించాలని అర్థించారు. ఎక్కడ చెరువు మరమ్మతులు చేయాలో ఎక్కడ నుంచినీటి పథకం కల్పించాలో ఆలోచించాలన్నారు. రెమిషన్ యివ్వాలని బకాయిలు వసూలు చూపివేయాలని కోరారు.

శ్రీ అక్కల కోటయ్య (కొ. కాం.) ఇతర రాష్ట్రాల నుండి రిగ్గులను తెప్పించి బావులు లోతుచేయించాలన్నారు. కేంద్రం నుండి పాతికోట్ల రూపాయలు తెప్పించాలన్నారు.

శ్రీ పిడతల రంగారెడ్డి అధ్యక్షస్థానాన్ని పునః స్వీకరించారు.

శ్రీ ఎన్. టి. పి. వి. కూర్మాచార్యులు (ఉపాధ్యాయ) చిన్న నీటి మరులు గురించి శ్రద్ధ వహించాలన్నారు. కేంద్రం నుండి జిల్లాకు ఒక కోటి రూపాయల చొప్పున డైపా సాధించాలన్నారు. శ్రీ సింగరాజు రామకృష్ణయ్య (ఉపాధ్యాయ) సరవమైన ధరల దుకాణాలు తెరవాలని కోరారు. శ్రీ జి. నాగభూషణం((స.కాం)శాస్త్రతంగాకరువులోబాధపడే రాయలసీమలో శాశ్వత కరవు నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. ఈశాన్య ఋతుపవనమైనా రాయలసీమకు వర్షప్రసాదం కాగలదనే ఆశను వెల్లడించారు.

రెవిన్యూమంత్రి శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి చర్చకు సమాధానమిస్తూ శాసన మండలి సభ్యులతో లిపిన స్థితిగతులు అధికారుల ద్వారా వస్తున్న నివేదికలు చూస్తూ ఉంటే ఏమీ కానున్నదిలా అనే ఆందోళన కలుగుతోందంటూ యిలా అన్నారు.

పశుసంభ్యమంత్రి అనావృష్టి బాధ నివారణకు అన్నిచర్యలు తీసుకొంటామన్నారు. వారు ఎల్లుండి ఢిల్లీ వెడుతున్నారు. కేంద్రంనుండి పశువుల సహాయం సంగతి చూడడానికి ఈ వారం అక్కడక్కడ జల్లులు పడినాయి. ఎండపొడా ఉన్న పంటలకు విశాఖ, శ్రీకాకుళం జిల్లాలలో ప్రాణంవచ్చింది. తుంపరలోనే రైతులు వేరుశనగ ఆత్రంగా నాటుతున్నారు. పది రోజులలో మంచి వాన పడుతుందని ఆశిస్తున్నారు.

దేశానికంతా అన్నపూర్ణ అయిన ఆంధ్ర దేశంలో ప్రతి జిల్లాలో ఏమీ గానున్నది అనే ఆందోళన వ్యక్తం అవుతున్నది. గత 20 సంవత్సరాలుగా రైతులకు ప్రభుత్వం చేసికొంది బావులకు సబ్సిడీలు యిచ్చారు. ఎన్నో చెరువులు బాగుచేయించారు.

నాగార్జునసాగర్, సోచంపాడువంటిప్రాజెక్టులే గాకమధ్యరకంప్రాజెక్టులకట్టడానికి కో 50 కోట్ల రూపాయలు వచ్చిస్తే నాగార్జునసాగర్‌కింద 15—20 లక్షల ఎకరాలు పరటమనకు రాగలదు.

ఒంగోలు, దర్శి ప్రాంతాలలో సొబుకిపు నాగార్జునసాగర్ ప్రాజెక్టుద్వారా మంచినీరు రావాలి. కొండవాగులకు కట్టలు కడుతున్నాము. ఖర్చులు పెట్టడంలో దండగ తప్పదు.

ఈతగింజలుతినే స్థితిరాలేదు. ఈతగింజ తినడం కరవుకాదు. తేతకొబ్బరికన్నా తియ్యగా ఉంటుంది. కాదనిలేనుసురాయలసీమల కరవునాని ఏడుగలేదు ప్రతి తాలూకాలో వర్షాన్ని కొలచే యంత్రాలు పెట్టాలి. ఆలాచేస్తే రెండుసార్లు బాధ మనకు అంతగాఉండదు. పశువులసంఖ్య పరిమితిలో ఉంచాలి. గొడ్డుమాంసం తినిచ్చి గాడిపను సరుకుదూడా అనిపిస్తుంది.

శ్రీ బాపనయ్య: నేనుకూడాంసం తినమనా ?

మంత్రి — నేను చెప్పింది సభ్యులకు తెలుసు. గౌరవసభ్యులు గట్టిగా ఒకపనిచేయవచ్చు. రైతులకు సహాయపడవలసిందిగా కలెక్టర్లకు ఆదేశాలు యిచ్చాము పశువులగ్రాసం ఏర్పాటు చేయిస్తున్నాము. రెండు కోట్ల రూపాయలు సహాయ చర్యలకు ముఖ్యమంత్రి పంజూరు చేశారు.

నేను పంచాయతీరాజ్య మంత్రి జిల్లాలకు వెళ్లి చూస్తాము. గౌరవ సభ్యులకన్నా మాకు జిల్లాల పరిస్థితులు హెచ్చు తెలుసు. సూర్యా చాల అదేపని ఉంది. అందరి తోడ్పాటు ఉంటే ఏమయినా చేయగలం. వారం పది రోజులలో దేవుడి దయఉంటే మనలవర్షం బాగనవచ్చు. గతంలో తుఫానువల్ల తిన్నదెబ్బ తెలియనిస్తు. అతి నష్టిష్ట అనావృష్టి బాధల తట్టుకొని ధని స్వమిత్రితో మన కర్తవ్యాన్ని గట్టిగా నిర్వహించాలి.

శాసనమండలి అధ్యక్షుడు శ్రీ పిడతల రంగారెడ్డి గౌరవసభ్యులు అనావృష్టిగూర్చి వెల్లడించిన ఆవేదన ఆందోళన బాధలో లాము పాలు పంచుకుంటున్నామని వర్షం రాకుండా దైవం చిన్నకూపు చూసినా ఇక ముందయినా వారి దయవల్ల మంచి వర్షం పడాలని కోరుతున్నామన్నారు. (నజల కష్టాలను సభవారు అనగాహన చేసుకుని తమ సానుభూతిని వెల్లడిస్తున్నారు.

—:o:—

అమెరికాచే 10 లక్షల డాలర్ల వి — శం

న్యూయార్క్, ఆగస్టు 10 : తూర్పు బెంగాల్ బాధితులకు మరికొన్ని సహాయ కార్యక్రమాలకు అమెరికా మరొకటి అర్థిక మంగా 10 లక్షల డాలర్లు విడుదల చేసినట్లు వారు ప్రకటించారు.

రష్యాతో ఒప్పందం
ఈ సభలో చర్చ

1 వ పేజీ తరువాయి

నియుత్పాదిష్ట ప్రభుత్వాన్ని, కంబోడియాలో సిహానౌక్ ప్రభుత్వాన్ని గుర్తించాలని ఆయన కోరారు. ఉత్తర కొరియాకు దౌత్యరీత్యాపూర్తి గుర్తింపు యివ్వాలని, క్యూబాతో వర్తక సంబంధాలు పెంపొందించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

బంగ్లాదేశ్‌ను గుర్తించడానికి గిల పెద్ద అవరోధాలలో ఒకటి ఈ ఒప్పందంతో తొలగి పోయిందని ఆయన భావించారు.

ఈ ఒప్పందం ఆశయాలు పొరుగు దేశాలతో తన సంబంధాలను జారత్ పటిష్టం చేసుకోవాలని ఆయన చెప్పారు. చైనాతో సంబంధాల మెరుగుదల గురించి విదేశ వ్యవహారాల మంత్రి యిటీపల చేసిన ప్రస్తావన లు ఈ సందర్భంగా ఉదహరించదగిన విషయమని ఆయన అన్నారు.

ఒప్పందాలు కుదుర్చుకున్నంత మాత్రాన వలదని, స్వతంత్ర ఆర్థిక వ్యవస్థను నిర్మించుకుని దానిని పటిష్టం చేసుకోవడం పైనే భారత్ శక్తి ఆధారపడి వుంటుందని, ఆయన పేర్కొన్నారు. రెండు దశాబ్దాల కాలంలో చైనా శక్తిమంతమైన దేశంగా పేరు గాంచి, మన ఆర్థిక వ్యవస్థను యిప్పటికే దెబ్బతీస్తున్న సామ్రాజ్యవాద వైఖరుల దెబ్బ తీస్తే భారత్‌కూడా యిది సాధించవచ్చునని ఆయన అన్నారు. ప్రస్తుత ఒప్పందాన్ని గురించి దర్శించేటప్పుడు ఈ విషయం మనలో పుంచుకోవాలని ఆయన కోరారు.

ప్రొఫెసర్ హిరేన్ ముఖర్జీ (మితవాదకమ్యూనిస్టు) మాట్లాడుతూ, ఈ ఒప్పందం సమకాలీన చరిత్రలో ఒక మైలురాయి అనీ, దేశ ప్రజలలో అత్యధిక సంఖ్యాకులు సంతోషిస్తున్నారని, అన్నారు.

స్వాతంత్ర్యం రాకపూర్వం నుంచి భారత్ సోవియెట్ దేశాలమధ్యగల స్నేహం చరిత్రను, అర్థిక, సైనిక రంగాలలోను, కాశ్మీర్, గోవా వంటి సమస్యల విషయంలోను సోవియెట్ యూనియన్ అందజేసిన సహాయాన్ని గురించి ప్రస్తావిస్తూ, కష్టాల్లోను, సుఖాల్లోను మనకు తోడుగా వుండే మిత్రదేశం సోవియెట్ యూనియన్ అది మనం తెలుసుకున్నామని ఆయన చెప్పారు.

భారతదేశంతోగల కాలంపాటు ఆత్మపరిశోధన చేసుకుని, బంగ్లాదేశ్‌లో పాశవిక చర్యలు కొనసాగింపునకు సామ్రాజ్యవాదశక్తులు యాహ్యాఖాన్‌కు తోడ్పడుతున్నట్లు తెలుసుకున్నదని ఆయన అన్నారు.

మనం చివరకు స్వంతబలంపైనే ఆధారపడాలని, కాని స్నేహం అనేది ముఖ్యమని, అది మనం సమ్మతించిన వారితోనే సాధ్యమని ఆయన చెప్పారు. అంతర్జాతీయంగా మన అనుభవాన్ని బట్టి చూస్తే సోవియెట్ యూనియన్‌ను మనం విశ్వసించవచ్చునని ఆయన అన్నారు.

ఈ ఒప్పందం విబంధ విధానానికి పూర్తిగా అనుగుణమైనదని, శ్రీ ముఖర్జీ చెప్పారు. ఈ ఒప్పందం కుదిరింది గనుక పెద్దు విషయాలలో కాళ్లు చల్లబడి వ్యవహరించడం మానివేయాలని ఆయన కోరారు. బంగ్లాదేశ్‌కు గుర్తింపు, ఉత్తర వియత్నాం, ఉత్తర కొరియా, తూర్పు జర్మనీలకు దౌత్యరీత్యా పూర్తి గుర్తింపు మొదలైన విషయాలలో వాలకాలంగా మనం ఈ విధంగా వ్యవహరిస్తున్నామని ఆయన అన్నారు.

భారతదేశం సోషలిస్టు మార్గాన పురోగమించాలన్నదే భారత్ పట్ల సోవియెట్ యూనియన్‌కు గల స్వార్థమని శ్రీ ముఖర్జీ పేర్కొన్నారు.

శ్రీ కె. డి. మాలవ్య (కొ. కాం) మాట్లాడుతూ, ఒప్పందం కుదుర్చుకున్నందున ప్రభుత్వాన్ని అభినందించారు. శాంతి, వర్ధనూన దేశాలతో సమైక్యత అని మన మనూత్తర లక్ష్య సాధనకో మనం పెట్టు ముందంజ దేశ ప్రధాన కార్యదర్శి ఈ ఉద్యాంటకు అమెరిక విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ విలియం రోజర్స్ అందజేశారు.

భారత్‌తోగాని తూర్పు బెంగాల్‌లోగాని గల పరిస్థితులు మెరుగుగా మరి 10 లక్షల డాలర్లు అమెరికా ఇవ్వనుదిస్తున్నట్లు తెలిపారు. మానవతా ప్రధాన మూలంగా.

సహకార సంఘాల చట్టం
సవరణకు ప్రభుత్వ సంకల్పం
శాసనసభ వం 9 వెలడి : సం ర

సంస్థలనుకట్టు దిట్టం నష్టపోయేదుకు ప్రయత్నం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 10 : రాష్ట్రంలో సహకార సంస్థలు మరింత కట్టుదిట్టంగా నడవేలా విధంగా ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల చట్టాన్ని సవరించదలచి ప్రభుత్వం యోచిస్తున్నదని రాష్ట్ర సహకార మంత్రి శ్రీ రోణంకి నాదమెడ్డి ఇవాళ రాష్ట్ర శాసన సభలో వెల్లడించారు.

సవరణ చట్టాన్ని పరిశీలిస్తే ఈ సహకార రంగంలోనే ప్రవేశపెట్టేయడం ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని సహకార శాఖ పద్దులపై జరిగిన చర్చకు సమాధానం చెబుతూ మంత్రి శ్రీ నారపరెడ్డి అన్నారు. మంత్రి సమాధానం అనంతరం రు. 2.24 కోట్ల సహకార శాఖ పద్దులకు ప్రతిపక్ష సభ్యులు ప్రతిపాదించిన కోత తీర్మానాలను త్రోసిపుచ్చి శాసన సభ ఆమోదించింది.

విజయవాడలో ఆంధ్రప్రదేశ్ సహకార మార్కెటింగ్ ఫెడరేషన్ రు. 20.21 లక్షల పెట్టుబడి వ్యయంతో 25నుండి 30 టన్నుల శక్తిగల తవుడుపండి సహకారేతర కర్మాగారం స్థాపించబడుతున్నదని మంత్రి చెప్పారు. కర్మాగారం నిర్మాణం జరుగుతున్నదని, రు. 12 లక్షలు అధిక సహాయం ఇవ్వడమైనదని ఆయన తెలియచేశారు.

1971—72 లో రు. 3.60 లక్షల మొత్తముతో, అనాథలకు, చితతుపులకు, చిన్న లాంగులను సహకార సంఘాలను ఏర్పాటు చేయడానికి ప్రతిపాదించబడింది.

రాష్ట్ర కేంద్ర భూమి తనఖా బ్యాంకు నాగార్జున సాగర్ ప్రాజెక్టు రైందమునుల పథకం, మూసీ బుగ్గ పథకం తుంగభద్ర ఎగువకాలువ రెండవ లిఫ్ట్ పొదుపుపథకాలు ప్రాజెక్టు క్రింద ఆయకట్టులో లభిస్తున్న పథకాలు అమలు జరుగుతున్నది.

దుర్భరంగా ఉన్న సహకార కేంద్ర బ్యాంకుల పునరావాసం నిమిత్తం ప్రభుత్వం సహాయాన్ని నుంజారు చేస్తున్నదని మంత్రి చెప్పారు.

సహకార పద్దుపై చర్చను ప్రారంభిస్తూ శ్రీ కోక ప్రభాకరరావు (సం. కా) సహకార సంస్థల నిర్వహణలో వ్యక్తిగత రాజకీయాలు ప్రవేశపెట్టకుండా ఉంటే ఈ పాటికే రాష్ట్రం సహకార రంగంలో ఎంతో ప్రగతిని సాధించి ఉండేదని అన్నారు. ప్రతి గ్రామానికి ఒకే సహకార పరపతి సంఘం ఉండాలన్న నిబంధనను రద్దుచేయాలి. గ్రామానికి ఎన్నైనా సహకార పరపతి సంఘాలు ఉండవచ్చు. అయితే ఒక వ్యక్తి ఒకదానికన్నా సభ్యుడు సహకార సంఘాలలో ఉండకూడదు. అప్పు బకాయిలు వసూలు చేయడం కన్నా వాటి వసూలు అప్పు బకాయిలు అధికంగా ఉన్నాయి. 90 శాతం కన్నా వాటి వసూలు అప్పు బకాయిలు ఉన్నాయి. ఎంతో ధనాన్ని సహకార సంస్థలు ఎత్తివేయడం జరుగుతున్నాయి. అయితే వారికి వ్యక్తిగత జీతాలు చేయకుండా ప్రభుత్వం కృషిచేయాలని అన్నారు.

శ్రీ తంగిరెడ్డి (కొ. కాం) సహకార సంఘాలకు పన్ని రైతులకు సరిపడ్డ ప్రయోజనం చేకూరటంలేదు. శ్రీ టి. వి. రాజమల్లు(కొ. కాం)రైతులకు సహకార బ్యాంకులు ఇస్తే బుణాలు ఎగవేసి ఇప్పుడుండా కొక్కు రూపేణా భ్యాంకు సహకారం సంఘాలలో పేరుకుపోయిన అవినీతిని అరికట్టడానికి చర్యలు తీసుకోవాలి.

శ్రీ శేషావతారం (అ. క.) సహకార సంఘాలలో సభ్యుల వాటా ధనాన్ని సగానికి తగ్గించాలి. శ్రీ బుచ్చి రామయ్య శ్రేష్ఠి (కొ. కాం) పేల్డు లేబర్ సహకార సంఘాలను అధిక సంఖ్యలో ఏర్పాటు చేయాలి. శ్రీ ఎం. బి. పరాకుశం : సహకార సంఘాల నిర్వహణలో బందు ప్రీతి లక్షణాక్ష పాతం పెక్కువయ్యాయి. శ్రీకాకుళం జిల్లాలో లక్షకుర్చరీ ఈ పైనాన్స్ కాలా రేషన్ సహకారంతో ఒక్క పథకంకూడా చేపట్టలేదు. శ్రీ పి. వి. కె. రావు (స్వ) మధ్యదళారీలకు సహకార రంగంలో ప్రవేశం నిష్ప కూడదు. శ్రీ గర్తిస్వ(కొ. కాం) బ్యాంకు మంజూరు చెయ్యడంలో జరుగుతున్న జాప్యాన్ని నిలదీశారు. బి. నిరంజన్ నరావు —వృత్తి పనివారికి ఉద్దేశించబడిన సహకార సంఘాల అధ్యక్ష కార్యదర్శులుగా ఆయా వృత్తులలో పని చేస్తున్నవారే ఉండేట్లుగా చూడాలి. శ్రీయుతులు దాలి వీరారావు పి.పి. లక్ష్మణరావు, పి. సుబ్బయ్య కూడా చర్చలో పాల్గొన్నారు.

—:o:—

చరిత్రాత్మకమైన రష్—రష్యా ఒప్పందం
ప్రధాని ఎం. పి. ల ప్రశంస

న్యూఢిల్లీ, ఆగస్టు 10 : బారత్—రష్యాల మధ్య కుదిరిన శాంతి, స్నేహ సహకారాల ఒప్పందం చరిత్రాత్మకమైనదని, విప్లవ రాజ్యసభలో ఉపాధ్యక్షుడు శ్రీ భోజ్‌గడ ప్రస్తుతించారు.

రాజ్యసభలో మితవాది కమ్యూనిస్టు పక్షం నాయకుడు శ్రీ భూపేశ్‌గుప్తా చేసిన ప్రసంగం ఈ సందర్భంలో సభ అంతా అభినందించారు.

ఈ పరిణామంవల్ల దేశమంతా సంతృప్తి పొందిందని, యంగ్‌టర్కీ నాయకుడు శ్రీ చంద్రశేఖర్ పేర్కొన్నారు.

సేక్ ముజిబుర్ రెహమాన్‌కు సంతోషకరమైన విధంచబడే ప్రమాదంపై లోక్‌సభలో ఒక సావధాన నోటీసుపై చర్చ సందర్భంగా శ్రీ ఎస్. ఎం. బెనర్జీ మితవాది కమ్యూనిస్టు మాట్లాడుతూ, లేచి నిలబడి భారత—రష్యా ఒప్పందం పట్ల హర్షధ్వనాలు చేయాలని ఉన్నదని అన్నారు.

ఇది అమెరికా, పాకిస్తాన్, చైనాల కూటమి నుంచి భారత్ రక్షణకు గైకొనబడిన చర్య అని ఆయన పేర్కొన్నారు.

ప. ఎస్. పి. సభ్యుడు శ్రీ సమర్‌గుహ మాట్లాడుతూ, సేక్ ముజిబుర్‌రహమాన్ భద్రతకు శక్తిమంతమైన చర్యలు గైకొనవలసిందని కోరారు. శ్రీ గ్రోమికో భారత్‌కు మిత్రుడని, అవసరంగా ఆదుకునేవాడే నిజమైన స్నేహితుడని పేర్కొంటూ, సేక్ ముజిబుర్‌రహమాన్‌కు ఏర్పడ్డ ప్రమాదాన్ని శ్రీ గ్రోమికోకు తెలియచేశారు అని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

కొత్త కాంగ్రెసు సభ్యుడు శ్రీ పి. ఆర్. దాస్ ముంషి ఒప్పందాన్ని గురించి ప్రస్తావించకపోయినా, ఇస్లామాబాద్‌లో డార్జీలింగ్ సాగించిన "రాజకీయ కుట్రలు" సభ్యులకు గుర్తు చేశారు.

శ్రీ పి. వెంకటసుబ్బయ్య (కొ. కాం) మాట్లాడుతూ, రష్యా భారత్‌కు మిత్రదేశమని, గతంలో భారత్ పక్షాన నిలబడిందని అన్నారు.

అయినప్పటికీ ఈ ఒప్పందం సమస్యపై ప్రభుత్వం పార్టీలు అందరి సహకారం అవసరంలేదు. స్వతంత్ర, అసంలగుండ విధాన వైఖరులు ఈ ఒప్పందంలోని అంశాలు మినహాయించవు. సంస్థ కాంగ్రెస్ కూడ ప్రభుత్వాన్ని తప్పుపట్టవచ్చు.

భారత్—రష్యా ఒప్పందాన్ని వెల్లడిస్తూ విదేశ వ్యవహారాలమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ చేసిన ప్రకటనపై చర్చ జరగాలని లోక్‌సభ, రాజ్యసభలో అనేకమంది వాయిదాలు శ్రీ వాజ్‌పేయ్, శ్రీ కాంబుదాస్ కోరారు.

శ్రీ ఎలూనాథ్ (స్వ.) ఒక ప్రకటన చేస్తూ, అమెరికా, చైనాల నుంచి ఉద్భవిస్తున్న సవరంతో సోవియెట్ యూనియన్ విరోధి కావడం, భారత్ తాను ఇదివరలో అనుసరించిన సైనిక, ఆర్థిక విధానాల కారణంగా మన్నా దిగా సోవియెట్ యూనియన్‌పై ఆధారపడి ఉన్నదని, ఆయన పేర్కొన్నారు. రెండు దశాబ్దాల కాలంలో చైనా శక్తిమంతమైన దేశంగా పేరు గాంచి, మన ఆర్థిక వ్యవస్థను యిప్పటికే దెబ్బతీస్తున్న సామ్రాజ్యవాద వైఖరుల దెబ్బ తీస్తే భారత్‌కూడా యిది సాధించవచ్చునని ఆయన అన్నారు. ప్రస్తుత ఒప్పందాన్ని గురించి దర్శించేటప్పుడు ఈ విషయం మనలో పుంచుకోవాలని ఆయన కోరారు.

ప్రొఫెసర్ హిరేన్ ముఖర్జీ (మితవాదకమ్యూనిస్టు) మాట్లాడుతూ, ఈ ఒప్పందం సమకాలీన చరిత్రలో ఒక మైలురాయి అనీ, దేశ ప్రజలలో అత్యధిక సంఖ్యాకులు సంతోషిస్తున్నారని, అన్నారు.

భారత్ రష్యాతో విన్న కుదుర్చుకున్న ఒప్పందంలో రక్షణ ఏర్పాట్లకు సంబంధించిన

భారత-రష్యాల రక్షణ ఒప్పందం వివరాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 10: భారత, రష్యా విదేశాంగ మంత్రులు నిన్న న్యూఢిల్లీలో సంతకాలు చేసిన రక్షణ ఒప్పందం పూర్తిపాఠం ఈ దిగువ పొందుపరుస్తున్నాం. ఈ ఒప్పందంలో మొత్తం 12 అధికరణాలు గలవు అవి ఇవి:

మొదటి అధికరణ—ఉభయ దేశాలమధ్య ప్రజలమధ్య శాశ్వత మైత్రి, శాంతి నెలకొనవుండాలని ఒప్పందం కుదుర్చుకొన్న రెండు రక్షణలు ప్రకటించాయి.

ఒక పక్షం, ఆవలి పక్షం స్వాతంత్ర్యాన్ని భద్రపర్చాక ప్రతిపత్తిని, ప్రాదేశిక సమగ్రతను గౌరవించాలి. ఆవలి పక్షం అంతరంగిక వ్యవహారాల్లో జోక్యం కల్గించుకోకుండా వుండాలి. ఒప్పందం కుదుర్చుకొన్న రెండుపక్షాలుకూడా పైన పేర్కొన్న సూత్రాల ప్రాతిపదికగాను సమానత్వం పరస్పర ప్రయోజనం ప్రాతిపదికగాను ఉభయులమధ్య ప్రస్తుతం నెలకొనివున్న చిత్తశుద్ధితో కూడిన మైత్రీ సంబంధాలను మంచి ఇరుగు పొరుగు సంబంధాలను సమగ్ర సహకార సంబంధాలను అభివృద్ధిచేసుకొనడాన్ని, పటిష్టం చేసుకోడాన్ని కొనసాగించాలి.

రెండవ అధికరణం :— ఉభయ దేశాల ప్రజల మధ్య శాశ్వత శాంతిభద్రతల సాధనకు సకల మార్గాల ద్వారా దోహదం చేయాలన్న పంచశీలపై ఉభయపక్షాలు ఆసియాలోను, యావత్ప్రపంచంలోను శాంతిని కాపాడి, పటిష్టం చేసేందుకు తమకృషిని ఇకముందు కూడా కొనసాగించాలన్న దృఢ దీక్షను ప్రకటిస్తున్నాయి.

ఆయుధాల పోటీని అంతం చేసి, సాధారణ, సమగ్ర సంపూర్ణ నిరాయుధీకరణ సాధనకు కృషి చేస్తాయి. దీనిని అంతర్జాతీయ అణుమాయుధ క్రింద సాధించడానికి కృషి చేస్తాయి.

మూడవ అధికరణం :— జాతి, మతాలతో సంబంధం లేకుండా సకల జాతుల, దేశాల, ప్రజల మధ్య సమానత్వం లక్ష్యంకట్టు విదేశీయులైన ఉభయదేశాలు అనేక రూపాలలో ఉన్న వివిధ విధానాన్ని, జాత్యహంకార దోరణులను ఖండించుతున్నాయి. ఈ రుగ్మతలను సమూలంగా, సంపూర్ణంగా తొలగించేందుకు కృషి చేయుగలమన్న కృతనిశ్చయం ఉభయ పక్షాలు పునరుద్ఘాటిస్తున్నాయి.

ఈ లక్ష్యాల సాధనకు, వలస వాదానికి ఒక జాతిని వేరొక జాతి పీడించే పెత్తందారీ విధానాలకు వ్యతిరేకంగా పోరాడే ప్రజల న్యాయమైన ఆకాంక్షలను బలపరచడంలోను ఉభయ దేశాలు ఇతర దేశాలతో సహకరించుతాయి.

నాలుగవ అధికరణం :— అన్ని దేశాలతో మైత్రి సహకారాలను పటిష్టం చేసుకోవడం లక్ష్యంగాల సోవియెట్ యూనియన్ శాంతియుత విధానాన్ని భారత రిపబ్లిక్ గౌరవిస్తుంది.

భారత రిపబ్లిక్ అలీన విధానాన్ని సోవియెట్ యూనియన్ బలపరుస్తూ, భారత [illegible] ప్రపంచంలో ఉద్రిక్తత [illegible] పరిరక్షించడానికి దోహదకారి అయిన [illegible]గా ఉన్నదని పునరుద్ఘాటిస్తున్నది.

ఐదవది అధికరణం :— ప్రపంచ శాంతి భద్రతలను కాపాడడంలో ఎంతో అసక్తి కలిగి ఈ లక్ష్యాల సాధనకు అంతర్జాతీయ రంగంలో పరస్పర సహకారానికి అత్యంత ప్రాధాన్యం ఇచ్చే ఈ రెండు దేశాలు ఉభయదేశాల ప్రయోజనాలకు సంబంధించిన ప్రధాన అంతర్జాతీయ సమస్యల విషయంలో నిరంతరం సంబంధాలు పెట్టుకుని కాపాడుకుంటాయి.

ఈ సంబంధాలు ఉభయదేశాల ప్రభుత్వ నాయకుల మధ్య సమావేశాలు జరుపుకోవడం, అభిప్రాయాలు ఇచ్చిపుచ్చుకోవడం రూపంలోను ఉభయ ప్రభుత్వాల అధికార ప్రతినిధివర్గాల పర్యటనలు, ప్రత్యేక రాయబారులను పంపుకోవడం రూపంలోను, దౌత్య మార్గాల రూపంలోను ఉంటాయి.

ఆరవ అధికరణం :— ఉభయదేశాలు తమ మధ్య ఆర్థిక, విజ్ఞానశాస్త్ర, సాంకేతిక సహకారానికి ఎక్కువ ప్రాధాన్యం ఇస్తాయి. తద్వారా ఉభయదేశాలు ఈ రంగాలలో ఉభయ తారక పద్ధతిలో సహకారం పెంపొందించుకొని సంఘటితపరచుకుంటాయి. అలాగే ఉభయత్రా వాణిజ్యం, రవాణా, కమ్యూనికేషనులు సమానత్వం, పరస్పరం లాభం ప్రాతిపదికపై విస్తృతపరచుకొంటాయి.

ఏడవ అధికరణం :— ఉభయదేశాలు సైన్సు, కళా, సాహిత్యాలు, విద్య, ప్రజారోగ్యం, పత్రికలు, రేడియో, టెలివిజన్, సినిమా, వినోదయాత్రలు, క్రీడారంగాలలో సంబంధాలను మరింత అభివృద్ధి చేసుకోవలవు.

ఎనిమిదవ అధికరణం :— ఉభయదేశాల మధ్య నెలకొని ఉన్న సంప్రదాయక మైత్రి సంబంధాలను అనుసరించగానే, తమలో ఎవరూ రెండవ పక్షానికి వ్యతిరేకంగా ఏర్పాటుచేసే ఎట్టి సైనిక పొత్తులో చేరరుగాని, పాలుపంచుకోవడంగాని జరగదు అని ఉభయదేశాలు ప్రకటించుతున్నాయి.

ఉభయపక్షాలలో ఎవరు రెండవ పక్షముపై దురాక్రమణకు తలవడబోవని, మరొక పక్షంపై సైనికంగా దెబ్బతీసేందుకు వీలు కల్పించే చర్యలకు తన భూభాగం వినియోగపడ నివ్వబోవని ఉభయ పక్షాలూ పరస్పరం హామీ పడ్డారు.

తొమ్మిదవ అధికరణం :— మూడవ పక్షపై దాడి జరిగి, ఉభయ దేశాలలో ఒకదానిపై సాయుధ సంఘర్షణలో ఉద్భవించినట్లు ఉభయదేశాలలో ఏ ఒకటీ ఆ మూడవ పార్టీకి ఫలితాలే నష్టాలు చేకూరగల హామీపడుతున్నాయి.

ఉభయదేశాలు దాడికి గురైనప్పుడుగాని, ప్రమాదం ఎదురైనప్పుడుగాని, ఉభయ పక్షాలు వెంటనే పరస్పరం సమాలోచనలు జరుపుకొని, అట్టి ప్రమాద నివారణకు చర్యలు జరుపుకొని, తమ దేశాల శాంతిభద్రతల రక్షణకు అవసరమైన తగిన, సమర్థమంతమైన చర్యలు తీసుకోగలవు.

పదవ అధికరణం :— ఈ ఒప్పందానికి విరుద్ధంగా ఉభయదేశాల్లో ఏ ఒక్కటీ వేరొక దేశంతోగాని, దేశాలతోగాని రహస్యంగాగాని, బహిరంగంగాగాని ఎట్టి ఒప్పందం కుదుర్చుకోబోదు, హామీపడదు.

అంతేకాదు, ఉభయపక్షాలలో ఏ ఒక్కదానికి సైనికంగా నష్టం చేకూర్చేవిధంగా రెండవ పక్షం తనకూ, ఇతర దేశాలకు మధ్య ఎట్టి హామీ పడడంగాని, ఒడంబడికలకు దిగడం గాని ఉండదు.

పదకొండవ అధికరణం :— ఈ ఒప్పందం 20 సంవత్సరాలపాటు అమలులో ఉంటుంది. ఉభయ పక్షాలలో ఏదో ఒక పక్షం ఒడంబడికను పొడిగించాలని నిర్ణయించుకొంటే ఈ ఒడంబడిక కాలపరిమితి ముగియడానికి 12 మాసాల ముందుగా నోటీసు ఇవ్వాలి. అంతవరకు ప్రతి అయిదు సంవత్సరాలకు ప్రస్తుత ఒడంబడిక పునరుద్ధరణ పొందుతూ ఉంటుంది.

పన్నెండవ అధికరణం :— ఈ ఒడంబడికలోని ఏదియునూ అధికరణం లేదా అధికరణలకు భాష్యం చెప్పడంలో ఉభయదేశాల మధ్య విభేదం తలెత్తితే ఆ విభేదాన్ని పరస్పరం గౌరవం, అవగాహనల ప్రాతిపదికపై శాంతియుత మార్గాల ద్వారా ఉభయపక్షాలు పరిష్కరించుకోవాలి.

ఈ ఒడంబడికపైన ఉభయదేశాల విదేశాంగమంత్రులు హిందీ, రష్యన్, ఇంగ్లీషు భాషలలో సంతకాలు చేశారు.

ఈ ఒడంబడిక 1971 ఆగస్టు తొమ్మిదవ తేదీన ఢిల్లీలో కుదిరింది.

భారత రిపబ్లిక్ తరపున సోవియెట్ యూనియన్ తరపున (సంతకాలు) స్వర్ణ సింగ్, ఎ. ఎ. గ్రోమికో.

ఫ్రాన్స్ అణ్వస్త్ర పరీక్ష

పారిస్, ఆగస్టు 10: పసిఫిక్ మహాసముద్రంలో ఫ్రాన్స్ మొన్న తొమ్మిదవ శక్తివంత ఒక అణ్వస్త్రాన్ని పరీక్షించినట్లు రక్షణ మంత్రిత్వశాఖ నిన్న ఇస్తుట ప్రకటించింది. ఈ సంవత్సరం ఫ్రాన్స్ జరిపిన అణు పరీక్షలలో ఇది నాలుగవది.

కాందిశీకులకోసం మరో రు. 200 కోటు; మేరకు అదనపు పద్దు

లోక్‌సభ ఆమోదం

న్యూఢిల్లీ, ఆగస్టు 10: బంగ్లాదేశ్ స్వాతంత్ర్యంకోసం" భారతదేశం రు 200 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు లోక్‌సభ నిన్న ఆమోదం తెల్పింది.

ఈ నాటివరకు భారతదేశం చేరుకున్న "బంగ్లాదేశ్ జనాభాలో సదువంతు జనానికి 1971 డిసెంబరు 31వ తేదీవరకు అన్నపానాలు, ఆశ్రయం సమకూర్చేందుకు సభవారు మంజూరుచేసిన మొత్తాన్ని ఆర్థిక శాఖ సహాయమంత్రి శ్రీ కె. ఆర్. గణేశ్ పై విధంగా అభివర్ణించారు.

బంగ్లాదేశ్ కాందిశీకుల నిమిత్తం బడ్జెట్‌లో కేటాయించిన మొత్తం కాక, అదనంగా ప్రవేశపెట్టిన ఈ అనుబంధ పద్దుకు సభవారు ఏకగ్రీవంగా మద్దతు వ్యక్తం చేశారు. అయితే అనుబంధ బడ్జెట్‌ను ప్రవేశపెట్టి ఉండవలసిందని కొందరు సభ్యులు భావించారు.

అవసరమైతే కొత్త పన్నులు ప్రతిపాదించడానికి కూడా ప్రభుత్వం వెనుకాడదని శ్రీ గణేశ్ తెలుపు జేశారు.

భారత - సోవియెట్ యూనియన్‌ల కొత్తగా కుదుర్చుకున్న ఒప్పందాన్ని చురుకుగా చేస్తూ ప్రసంగించినందుకు జననాయకం సభ్యుడు శ్రీ జగన్నాథరావును శ్రీ గణేశ్ విమర్శించారు.

శాంతియుత సహజీవన సూత్రాన్ని బలపర్చే ఒప్పందం

రష్యా ఒప్పందంపై రాజాజీ ప్రశంస

మద్రాసు, ఆగస్టు 10: భారత్, సోవియెట్ యూనియన్‌ల మధ్య మైత్రి సహకారాలకు నేడు న్యూఢిల్లీ లో జరిగిన ఒప్పందం ఎట్లు శ్రీ రాజగోపాలాచారి స్వాగతం వ్యక్తం చేశారు.

భారత, రష్యాల మధ్య స్నేహ సహకారాలకు సంబంధించిన ఈ పరిణామంవల్ల పాకిస్తాన్ అధ్యక్షుడు యాహ్యాఖాన్ [illegible] ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా అమెరికా ఒక అవకాశంగా మిగిలిపోయినప్పటికీ, బ్రిటన్ ఈ వార్తాన్ని అనుసరిస్తే అది ఎంతో సంతోషదాయకమైన విషయమవుతుందని అయన అన్నారు.

వివిధ రాజకీయ, సాంఘిక వ్యవస్థలు గల దేశాల మధ్య శాంతియుత సహజీవనం, సహకారాల సూత్రాన్ని ఈ ఒప్పందం బలపరుస్తున్నదని శ్రీ రాజగోపాలాచారి చెప్పారు. ఈ ఒప్పందం చేసుకున్న వారిలో ఒక దేశంపై సాయుధ సంఘర్షణకు తలపడే మూడవ దేశానికి రెండు దేశాలూ ఏ విధమైన సహాయం చేయకపోవడానికి అంగీకరించడం ఈ ఒప్పందంలో తక్షణ ఆచరణపూర్వక ప్రాముఖ్యం గల అంశమని అయన అన్నారు.

భారత్! మూడువికెట్ల నష్టానికి 65 పరుగులు

మాంచెస్టర్, ఆగస్టు 10: విస్తృతస్థాయి భారత—ఇంగ్లాండ్ జట్ల మధ్య రెండవ టెస్టు ఫోటోలో టీ విరామ సమయానికి ఇంగ్లాండ్ జట్టు 3 వికెట్లు నష్టానికి 245 పరుగులు చేసి డిక్లేర్ చేశారు.

ఇంగ్లాండులో రెండవ క్రికెట్ టెస్టు ముగింపు దశ నాల్గవ రోజున విస్తృత భారత్ జట్టుతన రెండవ ఇన్నింగ్స్‌లో, మూడు వికెట్ల నష్టానికి 65 పరుగులు చేసింది. భారత్ జట్టు గెలుపుటకు మొత్తము మిగిలిన 480 నిముషాలలో 420 పరుగులు చేయవలసి ఉండగా, ఇప్పటికే మూడు వికెట్ల నష్టానికి 65 పరుగులు చేసింది.

అగర్తలాలోనూ, పరిసర ప్రాంతాలలోనూ కర్ఫ్యూ

విచక్షణారహితంగా పాకిస్తానీ సైనికులచే కాల్పుల దృష్ట్యా ఛర్య: కాల్పులలో ఆర్గురిమృతి

అగర్తలా, ఆగస్టు 10: భారత సరిహద్దు గ్రామాలపై పాకిస్తానీ సైనికులు విచక్షణారహితంగా కాల్పులు జరిపిన దరిమిలా అగర్తలా మున్సిపల్ ప్రాంతంలోనూ, అంతర్జాతీయ సరిహద్దువరకు వ్యాపించివున్న ఇరుగు పొరుగు ప్రాంతాలలోనూ నిన్న అర్ధరాత్రి నుంచి నాలుగు గంటలపాటు కర్ఫ్యూ విధించబడింది.

పక్షే మూడు రోజులలోనూ కూడా రాత్రి 12 గంటలనుంచి తెల్లవారు జామున 4 గంటలవరకు కర్ఫ్యూ అమలులోవుంటుంది.

త్రిపురా సరిహద్దులోని కొన్ని గ్రామాలలో పాకిస్తానీ సైనికులు ఆగస్టు 5, 6, 7 తేదీలలో జరిపిన కాల్పుల ఫలితంగా కనీసం ఆరుగురు భారతీయ పౌరులు మరణించడం, మరికొంతమంది తీవ్రంగా గాయపడడం సంభవించినట్లు ఇక్కడకు అందిన వార్తలు తెలుపుతున్నాయి.

ఆగస్టు 5వ తేదీన పాకిస్తానీ సైనికులు సోనమూరా పోలీస్ స్టేషన్ ఇలాకాలోని మతి నగర్ గ్రామంపై కాల్పులు జరిపారు. ఆ పర్యవసానంగా పోలీసు స్టేషన్ ఇలాకాలోని నిజయిగర్ గ్రామంపై మళ్ళీ కాల్పులు జరిపారు. ఇజేంద్రబజార్‌లో ఆదివారం తెల్లవారు సమయానికి గ్రామంపై, పైలట్టర్ పోలీసుస్టేషన్ ఇలాకాలోని భారత సరిహద్దు చాకీ గ్రామం దగ్గరేపై పైన కూడా పాకిస్తానీ సైనికులు శతఘ్ని కాల్పులు జరిపారు.

ఆగస్టు 7వ తేదీన పాకిస్తానీ సైనికులు సోనమూరా పట్టణంలోని, ఆనుకొని ప్రాంతాల పైన కూడా కాల్పులు జరిపారు. తత్ఫలితంగా ఆరుగురు భారతీయ పౌరులు మరణించారు. కొన్ని ఇళ్లు, ప్రభుత్వ భవనాలు దెబ్బతిన్నాయి.

నదర్ సబ్‌డివిజన్‌లోని సిజాయ్ పోలీసు స్టేషన్ ఇలాకాలోని గోపాల్‌నగర్ గ్రామంపై మొన్న తెల్లవారుజామున పాకిస్తానీ రజాకార్లు జరిపిన కాల్పుల ఫలితంగా ఒక కాందిశీకుడు గాయపడ్డాడు.

ఇక్కడకు ఒక మైలు దూరంలోని జైపూర్ గ్రామంపై ఒక చేతి బాంబు ప్రేలి ముగ్గురుకాందిశీకులు మొన్న తీవ్రంగా గాయపడ్డారు.

ఈ పట్టణంలోని ఉయిమార్ ప్రాంతంలో ఒక మందుగుండు సొరంగ మీదుగా పోలీసు గస్తీ బృందం ప్రయాణం చేయడంతో ముగ్గురు కానిస్టేబుల్స్ తీవ్రంగా గాయపడ్డారు.

అగర్తలా పట్టణంలోని కొన్ని ప్రాంతాలలో నిన్న శుక్రవారం 144 సెక్షన్ క్రింద నిషేధపుటాజ్ఞలు జారీ అయ్యాయి.

ఈ ఉత్తర్వులు వచ్చే రోజులపాటు అమలులో వుంటాయి.

భారత-సోవియట్ ఒప్పందం: జయప్రకాశ్ ప్రభృతుల హర్షం

న్యూఢిల్లీ, ఆగస్టు 10: నిన్న ఇక్కడ కుదిరిన భారత—సోవియెట్ ఒప్పందం దక్షిణ ఆసియాలో "శాంతికి అత్యంత విశ్వసనీయమైన హామీ" అని సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్‌నారాయణ్ ప్రకటించారు.

ఇస్లామాబాద్‌లోని యుద్ధోన్మాదులకు, వారి మిత్రులకు ఇది బెదురు కలిగించగలదనడంలో తమకు ఎట్టి సందేహం లేదని పూనా ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

గురుపాదస్వామి వ్యాఖ్య

పెకింగ్‌తో రాజీ సాధనకు అమెరికా చేసిన ప్రయత్నం ఎంత ఆశ్చర్యకరంగా ఉన్నదో, భారత—సోవియెట్ యూనియన్‌లు నిన్న కుదుర్చుకున్న ఒప్పందం అంత ఆశ్చర్యకరంగాను, అంత ముఖ్యమైనదిగాను ఉన్నదని రాజ్యసభ సంస్థా కాంగ్రెసుపార్టీ నాయకుడు శ్రీ గురుపాదస్వామి అన్నారు.

ఈ ఒప్పందాన్ని స్వల్ప, దీర్ఘకాలికి దృష్టితో పరిశీలించవలసి ఉన్నదని చెబుతూ, ఇది అనివార్యం ఎలా అయింది? ప్రభుత్వం వివరించవలసి ఉన్నదనికూడా శ్రీ గురుపాదస్వామి అన్నారు.

లోక్‌సభ టి. ఎం. కె. నాయకుడు శ్రీ కె. మనోహరన్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వాదులమని చెప్పుకొనేవారు ఈ ప్రాంతంలో ఈ పరిణామం కలిగినందుకు ఈ లోటును తలచుకుని విలపిస్తారన్నారు.

ముస్లింలీగు నాయకుడు శ్రీ ముహమ్మద్ ఇస్మాయిల్ ప్రసంగిస్తూ ప్రపంచ పరిస్థితులలో ఈ ఒప్పందం - కుదుర్చుకోవడం వినా గత్యంతరం లేదని అన్నారు. దీనివల్ల కొంత సుస్థిరత చేకూరుతుందని, విబంధ విధానమంటే భారతదేశం మరే దేశంతోనూ స్నేహం కాదని తెలిపారు.

లోక్‌సభకు నామినేటు చేయబడిన ఆంగ్లో ఇండియన్ సభ్యుడు శ్రీ ఫ్రాంక్‌ఆంటోని మాట్లాడుతూ, విబంధ విధానం ఛస్తీ చెప్పబడినందుకు తాము ఆనందిస్తున్నామన్నారు. "మనకు ఇప్పుడు కనీసం ఒక మిత్ర దేశమైనా ఉన్నది" అని ఆయన హర్షం వెల్లడించారు.

లోక్‌సభ మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ ప్రముఖుడు శ్రీ జ్యోతిర్మయిబసు మాట్లాడుతూ, భారతదేశాన్ని సోషలిస్టు రాజ్యాలు నమ్మదగినవే ఏ చర్య అయినా హర్షించదగినదేనని తెలిపారు.

రాజ్యసభ ఏ. పి. ఐ. నాయకుడు శ్రీ భూపేశ్‌గుప్తా ఇది చరిత్రాత్మకమైన ఒప్పందం అని అభివర్ణిస్తూ, దీనిలో శాంతి, మైత్రి, సహకార సూత్రాలు పొందుపరచబడటమేకాక, ఈ ప్రాంతంలోనూ, ప్రపంచంలోనూ శాంతి, భద్రతల పరిరక్షణకు ఆచరణాత్మకమైన చర్యలను సూచిస్తున్నదని అన్నారు.

కొత్తగా స్వాతంత్ర్యం పొందిన, విబంధ, శాంతికాముక రాజ్యాలు తమ కోసం, ఉమ్మడి భద్రత, సంక్షేమం కోసం ఇతర దేశాలతో తమ సంబంధాలను రూపొందించుకొనడానికి ఈ ఒప్పందం సమానా కాగలదని కూడా ఆయన అన్నారు.

భారత—సోవియెట్ ఒప్పందం "గొప్పపరిణామ"మని, భారతదేశానికి కూడా మిత్రులు ఉన్నారని ఇది నిరూపిస్తున్నదని సి. పి. ఎం. నాయకుడు శ్రీ ఇ. ఎం. ఎస్. నంబూద్రిపాద్ వ్యాఖ్యానించారు.

ఆఫ్రికా, ఆసియా సంఘీభావమండలి, శాంతి మండలి బంగ్లాదేశ్ సమస్యపై తిరువేంద్ర వ్యక్తం చేశారు.

రంగా హర్షం

విజయవాడ, ఆగస్టు 10: భారత—సోవియెట్ ఒప్పందం పట్ల పాకిస్తాన్—చైనా—అమెరికా కూటమికి వ్యతిరేకంగా భారతదేశానికి సకాలములో ఆదుకున్న శాంతి కవచం వంటిదని స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ ఎన్. జి. రంగా నిన్న రాత్రి వ్యాఖ్యానించారు.

బంగ్లాదేశ్ ప్రభుత్వాన్ని భారతప్రభుత్వం, రష్యా, ఇతర మిత్రరాజ్యాలు గుర్తించినట్లయితే ఈ ఒప్పందం, ఢిల్లీలో కొత్త కాంగ్రెసు ఏర్పాటుచేసిన ప్రభుత్వంపైన ప్రతిధ్వని సార్థకం కాగలదని కూడా ఆయన నిన్న రాత్రి పి. టి. ఐ. కి ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు.

ఆకాశవాణి

తెలుగులో వార్తలు: ఉ. 7.05 . 12.30, సా. 7.05, ఆంగ్లంలో వార్తలు: ఉ. 7.02 8.10, 9.02 . 2.00. సా. 6.00 రా. 9.00,

గురువారం, ఆగస్టు 12

హైదరాబాద్-ఎ

405.4 మీటర్లు

విశాఖపట్నం (322.6 మీటర్లు)
కడప (333.3 మీటర్లు)

సా:—5.30 నుండి రా: 10.30 వరకు

ఉ:—6.00 వందేమాతరం 6.04 మంగళధ్వని 6.10 భక్తి రంజని 6.40 సూక్తిముక్తావళి 6.45 గానమధ 7.04 కార్యక్రమవివరణ 7.15 సంగీత శిక్షణ 7.30 సంస్కృతపాఠం 7.45 లలితసంగీతం 8.20 విజయవాడ వార్తలు

మ:11.45 పాఠశాలలకు 12.05 చిత్రసీమ 12.40 కార్మికుల కార్యక్రమము 1.10 వాద్యగోష్ఠి 1.30 కె. రాజ్యలక్ష్మి 2.10 చిత్రసీమ.

సా:—5.30 హనన్‌మహమ్మద్: కాష్టతరంగ్ 6.05 ప్రాంతీయ వార్తలు 6.30 గ్రామలక్ష్మి 7.00 అనగ అనగ—కథానిక 7.15 ఇల్లాలి శిలి 7.30 మీరుకోరిన పాటలు 8.00 దారిచూపిన దివ్వెలు 8.15 లలితసంగీతం 8.30 అభిప్రాయ వేదిక 8.45 జానపదగేయాలు 9.15 లయవిన్యాసం 9.30 అఖిలభారత రూపకం 10.00 కె. రాజ్యలక్ష్మి 10.30 జనగణమన.

విజయవాడ

(357.1 మీటర్లు)

విశాఖపట్నం (322.6 మీటర్లు)
ఉ:—6.00 నుండి 9—00 వరకు.
మ:—11.45 నుండి 2—30 వరకు

ఉ:—6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.40 సూక్తిముక్తావళి 6.45 పాలపనులు 6.55 వయొలిన్ 7.15 సంగీతశిక్షణ 7.30 సంస్కృతపాఠం 7.45 సుద్ధ సంగీత 8.20 క్లారినెట్

మ:—11.45 ఆంగ్లపాఠం 12.05 చిత్రతరంగిణి 12.40 కార్మికుల కార్యక్రమము 1.10 వీడియోలు 1.20 చిత్రతరంగిణి 1.30 క్లారినెట్ 2.10 శకుంతలా ఆనందరావు : గాత్రం.

సా:—5.30 హైదరాబాద్ వలె 5.55 స్థానికప్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.15 గ్రామలక్ష్మి 6.30 నవరస 6.45 చిత్రతరంగిణి 7.15 పంటసీమలు 7.45 యువవాణి 9.15 లలితసంగీతం 9.30 అఖిలభారతరూపకం 10.00 శకుంతలా ఆనందరావు : గాత్రం 10.30 జనగణమన.

మద్రాసు

(416.7 మీటర్లు)

ఉ:—5.55 వందేమాతరం 6.30 సంగీతామృతం 7.30 సంగీతమంజరి 7.45 కి.క.

మధ్యాహ్న : నాదస్వరం 9.04 చిత్రగానం.

మ:—11.40 మధ్యాహ్నిక పాఠశాలలకు 12.04 లక్ష్మి అర్కుస్ : గాత్రం 2.10 ఎస్. నరసింహులు 2.30 లక్ష్మి అర్కుస్ : గాత్రం 3.24 వాద్యసంగీతం.

సా:—5.00 వాద్యసంగీతం 5.04 ఎస్. ఎమ్. నారాయణన్ 6.30 వాద్యసంగీతం 6.45 చిత్రగానం 9.30 అఖిలభారతరూపకం 10.00 చిత్రగానం 10.30 ఎస్. నరసింహులు : గాత్రం 11.04 జనగణమన.

విజయవాడలో లారీ ప్రమాదాలు

రాజమండ్రిలో బుధవారం వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 10: విజయవాడలో జరుగుతున్న లారీ ప్రమాదాల గూర్చి శ్రీ రాజారావు ఆంతరంగిక శాఖ మంత్రి శ్రీ జలగం వెంగళరావు ప్రకటన చేయాలని పట్టుపట్టారు. ఆయన నేడు శాసనసభలో కోరగా శ్రీ పి. వి. నరసింహారావు, ఇద్దరు కమిషనర్లు వున్నారు.

రాజీనామా చేయాలని రవాణామంత్రిని శ్రీ వెంగళరావు అన్నారు. రవాణా అధికారులను మంత్రిగారు ప్రభుత్వం తీసుకున్న చర్యలేవో ప్రకటన చేయాలని సభాధ్యక్షుడు శ్రీ రంగారెడ్డి కోరగా ఎల్లుండి చేయగలమని మంత్రి చెప్పారు.

నిన్న న్యూఢిల్లీ, ఆగస్టు 10: ప్రసిద్ధ దక్షిణభారత విద్యావేత్త ఆచార్య పి. ఆర్. కృష్ణ నేదెంగాట కాలధర్మం చెందారు. ఆయన వయస్సు 78. భార్య నేడు శాసనసభలో కోరగా శ్రీ పి. వి. నరసింహారావు, ఇద్దరు కమిషనర్లు వున్నారు.



అమృతాంజనం

చప్పున పోగొడుతుంది!

తలనొప్పి, జలుబులు, పెదుకులు, కంఠరాలనొప్పి— వీటిని చప్పున చల్లగా తగ్గించుకోండి. బాధగా ఉన్న చోటుమీద అమృతాంజనం రాయండి. వెంటనే గుణం కన్పిస్తుంది. 75 సంవత్సరాలపైగా ఇంటింటి దీపమై వెలుగుతోంది అమృతాంజనం! ఎప్పుడూ ఒక్క పీసా దగ్గర ఉంచుకోండి. అమృతాంజనం అరాచేసే పెద్ద పీసాలలోనూ, చిన్న డబ్బాలలోనూ కూడా దొరుకుతోంది.

అమృతాంజనం 10 ఔషధాలు కలిసినది నొప్పులను, జలుబులను చప్పున, చల్లగా తగ్గిస్తుంది.

అమృతాంజన్ లిమిటెడ్

AM-598.

IBM COMPUTER COURSES
AT TIRUPATHI, GUNTUR & VISAKHAPATNAM

India needs over 5000 Computer Programmers to fill vacancies with four figure salaries.

1) IBM Computer Programming Course for Autocoder language for IBM 1400 Computer series.
Batches starting on 12—8—71 19—8—71
Full-time batch Duration one month daily 4 hours
Part-time batch Duration 2-1/2 months. Morning and evening classes.
Fees Rs. 450/— (Payable in instalments) Lumpsum Rs 425/—

2) ICL Card Punching Course:—
Duration 2 months. Fees Rs. 150/—

3) ICL & IBM Punch Operators Course on latest Electronic Key Punch Machine.
Duration 3 months. Fees. Rs. 225/—

Very limited seats.

For further details contact:

ADMINISTRATION MANAGER,
BUREAU OF DATA PROCESSING SYSTEMS,
216, TILAK ROAD, TIRUPATHI.

BUREAU OF DATA PROCESSING SYSTEMS,
4th LANE, EIGHTH CROSS ROAD,
BRODIPET, GUNTUR-2.

BUREAU OF DATA PROCESSING SYSTEMS,
DWARKA LODGE, OPP. COLLECTOR'S OFFICE,
MAHARANIPETA,
VISAKHAPATNAM-2.

Stronachs - M - BDPS

'శాంతి, ప్రజాస్వామ్య శక్తులకు ఘనవిజయం'

భారత్—రష్యా ఒప్పందంపై సాదిక్, కె. కె. షా, భోళాశంకర్ ప్రభృతుల హర్షం

శ్రీనగర్, ఆగస్టు 10: భారత్,రష్యాల మధ్య కుదిరిన ఒప్పందం ప్రపంచ శాంతికి ఎంతగానో తోడ్పడగలదని కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ జి. ఎమ్ సాదిక్ హర్షం వ్యక్తపరిచారు.

బంగ్లాదేశ్‌లో తాజాపరిణామాలవల్ల పాక్ సైనిక పాలకుల యుద్ధ ఉన్మాదపు ఫలితంగాను, భారత్, రష్యాల మధ్య కుదిరిన శాంతి సహకార ఒప్పందానికి విశిష్ట ప్రాముఖ్యం కలదని ఈ ప్రాంతంలో సైనిక తత్వవాదులకు, మానవతత్వవాదులకు, మానవ హక్కులను అణచి వేసే వారికి వ్యతిరేకంగా స్వాతంత్ర్య, ప్రజాస్వామ్య శక్తులు సంఘటితం కావడానికి ఈ ఒప్పందం తోడ్పడగలదని తాయన అన్నారు.

పైగా ఇది మన విదేశాంగ విధానాన్ని మరింత పటిష్టం చేయగలదని ఈ చరిత్రాత్మకమైన విజయాన్ని సాధించినందుకు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీకి అభినందనలు తెలుపుతున్నానని శ్రీ సాదిక్ పేర్కొన్నారు.

సమితిలోను, వెలుపలకూడా భారత్, రష్యాలు అనేక సందర్భాలలో సన్నిహిత సహకారంతో పనిచేస్తున్నాయని ప్రపంచ శాంతికి తోడ్పడుతున్నదని, అనేక రీతుల సమస్యలు రష్యా మనదేశాన్ని బలపరిచినదని, ప్రపంచ శాంతి, సహకారం విషయంలో మనంకూడా రష్యా విధానాలను బలపరచామని, వీటన్నింటి ఫలితంగా నేడీ ఒప్పందం కుదిరినదని కాశ్మీర్ ముఖ్యమంత్రి అన్నారు.

బీహార్ ముఖ్యమంత్రి హర్షం

భారత్, రష్యాల మధ్య కుదిరిన ఒప్పందం ప్రపంచంలోని ప్రజాస్వామ్య, శాంతి, సోషలిస్టు శక్తుల మధ్య సంఘీభావం పటిష్టం కావడానికి తోడ్పడగలదని బీహార్ ముఖ్యమంత్రి శ్రీ భోలాశ్వన్ శాస్త్రి నిన్న పాట్నాలో ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

కేరళ గవర్నర్

భారత్‌ను వికాశిని చేయాలని ప్రయత్నించిన దేశాలకు ఈ ఒప్పందం చెంపపెట్టు అని తమిళనాడు గవర్నర్ శ్రీ కె. కె. షా అభివర్ణించారు.

పాకిస్తాన్‌కు ఆయుధాలు సరఫరా చేస్తున్నందుకు ఆయన అమెరికాను నిశితంగా విమర్శించారు.

పార్లమెంటు సభ్యుడు శ్రీ పి. సి. దేశాయి నిన్న ఢిల్లీలో ఒక ప్రకటన చేస్తూ, నిక్సన్, యహ్యాఖాన్, చౌఎన్—లైల నూడుపుటాలీ వ్యవహారాన్ని దృష్టిలోపెట్టుకొని భారత్, రష్యా ఒప్పందం సదేశపడగలదని అన్నారు.

ఈ ఒప్పందంవల్ల భారత్ ప్రజలకైతే శక్తి పరిలంత బలపడగలదని ఆయన చెప్పారు.

ఉత్తరాది రాష్ట్రాలలో వరదలు. వర్షాలు: 30 మంది మృతి

కొండ చరియలు పడి పెక్కుచోట్ల రాకపోకలకు అంతరాయం

న్యూఢిల్లీ, ఆగస్టు 10: ఉత్తరాదికి చెందిన అరు రాష్ట్రాలలో, భారీవర్షాలు, వరదలు, కొండచరియలు పడటం, వంటగత కొద్ది రోజులలోనూ కనీసం 30 మంది అయినా మరణించారు.

ఇళ్ళుకూలిపోవడం, పంటలకు విపరీతంగా నష్టంకూడా జరిగినట్లుగా వార్తలుఅందాయి.

పంజాబ్ హరియానాలలోని, రావినదిపై, బీస్, సిపుతెజ్ నదులు విపరీతంగా పొంగటం వలన ఆ నదులకు ఇరువైపులాగల గట్లకు ప్రమాదం ఏర్పడగా, సైనికుల సహాయంతో గట్లకు నష్టం కలుగకుండా కట్టుదిట్టం చేశారు.

ఉత్తరప్రదేశ్‌లోని నదానికి పైగాప్రాంతం వరదలకు గురియయింది. కొండప్రాంతాలలో చరియలు కూలిపడిన ఫలితంగా చాలా చోట్ల మార్గాలకు అవరోధం కలిగింది. యమునోత్రి, గంగోత్రి మార్గాలలో వాహనాల రాకపోకలను నిషేధించారు. కేదారనాథ్ రోడ్డు రామ్‌పూర్ వరకు మాత్రము రాకపోకలక, అనువుగా ఉంది. శ్రీనగర్ ప్రాంతంలో కొండ చరియలు కూలి పడ్డాయి. బదరీనాథ్ రోడ్డులో జోషిమఠ్ ప్రాంతంలో నందిప్రయాగ్, తంగిపద్ద, చరియలు కూలి పడ్డాయి.

ఈ ప్రాంతంలోని 25 కుటుంబాల వారు ఇతర ప్రాంతాలకు తరలివెళ్ళారు. ఒక సినిమా హాలు ప్రదర్శన నిలిపి వేశారు.

కొండచరియలు కూలిపడినందున నీటి సప్లయికి సంబంధించిన ముఖ్యయంత్రాలు చెడిపోయాయి. నాలుగు రోజులయినా, పట్టణానికి నీటిసప్లయి పునరుద్ధరించబడలేదు.

121 సంవత్సరాల క్రితం, సిమ్లా మున్సిపాలిటీ ఏర్పడిన నాటి నుంచి, నీటి సరఫరాకు మొట్టమొదటి సారిగా ఇప్పుడే పెద్ద అవరోధం కలిగింది.

గత కొద్ది రోజులుగా హిమాచల్‌ప్రదేశ్‌లో వివిధ ప్రాంతాలలోను పడిన భారీవర్షాలు కొండ చరియలు కూలినందువలన కనీసం 19 మంది అయినా మరణించారు. బలాస పూర్ జిల్లాలో ధారన్‌గ్రామం వద్ద రెండు బస్సులు వరద నీటిలో కొట్టుకు పోయాయి.

గత నాలుగు రోజుల నుంచి జమ్మూ ప్రాంతంలో భారీవర్షాలు పడినట్లుగా వార్తలందాయి. కొండ చరియలు కూలిపడి నందున బసోలి, రేసి, ప్రాంతాలకు రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలతో రెండవ రోజు అయిన నేడు కూడా సంబంధాలు లేకుండా పోయాయి.

కట్రా, రేసి, అఖ్నూర్, బసోలి రహదారులపై విపరీతంగా కొండచరియలు పడినందున ఆ మార్గాలలో రాకపోకలకు పెద్ద అవరోధం ఏర్పడింది.

బంగ్లా శరణార్థులకు సమితి ద్వారా 100 మిలియన్ డాలర్లు

ఇతర దేశాల నుంచి అందినట్లు వెల్లడి

జనీవా, ఆగస్టు 10: భారతదేశంలోగల బంగ్లా శరణార్థుల సహాయార్థం సమితి యింతవరకు యితర దేశాల నుంచి 100 మిలియన్ డాలర్లు అనగా 7 కోట్ల 50 లక్షల రూపాయలు దాకా సహాయం అందవలసి వుంది. అట్టి సొమ్ములు నెలాఖరుకు మరో 150 మిలియన్ డాలర్ల సహాయం అందవలసి వుంటుంది అన్నారు అని తెలుస్తోంది.

వచ్చే ఒకటి రెండు వారాలలోనే సమితి ద్వారా ఒక 20 లేక 30 మిలియన్ డాలర్ల సహాయం అవసరం కాగలదు అని శరణార్థుల అధికారులు చెప్పారు.

సమితి ద్వారాగాక యితంత్రా కొన్ని స్వచ్ఛంద సంస్థలు యితరదేశాలు భారతీకు 75 మిలియన్ డాలర్లు దాకా సహాయం అందజేశారు.

గోధుమలు భారతదేశంలోనే విరివిగా దొరుకుతున్నాయి అని సహాయం చేయదల్చుకున్నదేశాలు బియ్యం సప్లయి చేయటం కొనసాగుతుంది అని సమితి సూచిస్తున్నది.

మూడు నెలలు మాత్రం అవసరమైనకన్నా చాలా తక్కువ సహాయం రూపంలో అభించాయి. 65 వేల టన్నుల వంటనూనెలు సహాయంగా వచ్చాయి. అయితే అందులో సగంకన్నా తక్కువే అవసరం. భారత రెడ్‌క్రాస్ సంస్థ సమితి శరణార్థుల సంస్థలు పిల్లలకు మంచి పోషకాహారంలు సప్లయి చేసే నిమిత్తము వేరే కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నాయి.

భారతదేశంలో శరణార్థులకు సప్లయిలను వాతావరణం సరిలేనందువల్ల తగినన్ని వాహనాలు లేకపోవటం చేత సప్లయి చేయటం కష్టంగా వుంది. సమితి కొన్ని శకటాలను సంపాదించి, మరికొన్నిటికి కొని పంపటానికి ప్రయత్నం చేస్తున్నది.

సమితికి శరణార్థుల నిమిత్తం సహాయం అందజేసినవారిలో అమెరికా మొదటిస్థానం, బ్రిటన్ ద్వితీయస్థానం ఆక్రమించుకున్నాయి. రష్యాసమితి ద్వారా కాక విడిగా శరణార్థుల నిమిత్తం సహాయం చేసిన నాలుగు పెద్ద దేశాలలో ఒకటి.

ప్రస్తుతం ఒక్క శరణార్థికి శిబిరాలలో 2 వేల క్యాలరీల శక్తిగల ఆహారం అనగా 300 గ్రాముల బియ్యం 10 గ్రాముల గోధుమలు 100 గ్రాముల కూరలు 25 గ్రాముల తైలం లేదా యితర పదార్థాలు చొప్పున లభ్యమవుతున్నాయి.

—:—

ఈశాన్య పేంత పరిపాలనా మండలి

అస్సాం వ్యతిరేకత

షిల్లాంగ్, ఆగస్టు 10 భారత్ ఈశాన్యప్రాంతంలోని రాష్ట్రాలను, కేంద్రపాలిత ప్రాంతాలకు పరిపాలనా మండలిని నెలకొల్పాలన్న కేంద్రప్రతిపాదనను అస్సాం ప్రభుత్వం తోసిపుచ్చింది.

ఈశాన్య మండలిలో అస్సాం, మేఘాలయ రాష్ట్రాలు మణిపూర్, త్రిపుర, మిజోహిల్స్ ఫీఫ్ కేంద్ర పాలిత ప్రాంతాలు ఉన్నాయి.

ప్రస్తుతం నిర్వహణలోనున్న ఈశాన్యమండలిలో పాల్గొనరాదని అస్సాం మంత్రివర్గం నిర్ణయించింది.

డీలర్లు, స్టాకిస్టులు

SIEMENS

మోటార్లు, పంపుసెట్లు, స్విచ్ గేర్లు, కేబిల్సు తదితర విద్యుచ్ఛక్తి సామాగ్రికు, సీమన్స్ వారికి డీలర్లు, స్టాకిస్టులు ఆంధ్రదేశములో ప్రాతినిధ్యము లేని జిల్లాలలోను, తాలూకాలలోను కావలెను.

శక్తి సామర్థ్యాలు, సాధనసంపత్తి కలిగిన వారితో చేయి కలపాలని మా అభిప్రాయం. ఇటువంటి రంగంలో అనుభవం కలిగి, షో రూము సౌకర్యాలు, శిక్షణ పొందిన సిబ్బంది వుంటే అనువుగా వుంటుంది. సాంకేతిక విషయాలలోను, విక్రయంలోను సహకరించగలరని హామీ ఇస్తాము.

ఆభిపాటియైన చక్కని వ్యాపార సాంగత్యానికి, బ్యాంకు రిఫరెన్సులతో పూర్తి వివరాలనిస్తూ ఆగస్టు 19 వ తేదీలోగా దరఖాస్తులు పంపగలరు.

బ్రాంచ్ మేనేజర్,
సీమన్స్ ఇండియా లిమిటెడ్,
5-9-88, ఫతేమైదాన్,
హైదరాబాద్—1.



Printed and Published for Nageswara Rao estates Private Ltd. By S. NageswaraRao at the Andhra Patrika Press Gandhinagar, Vijayawada 3 Editor S. Sambhu Prasad Phone Vijayawada 5667&5726